# అటవీ భూములను పరిరక్షించాలి

పరిహార భూముల ప్రతిపాదనపై సమీక్ష

కలెక్టర్ వెంకట్రావు




16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, మే 2024 | 16 పేజీలు


# అవకాశమిస్తే అడుగడుగునా ప్రశ్నిస్తాం





- ప్రభుత్వాన్ని కడిగిపారేసే అభ్యర్థులను గెలిపించండి
- బోనస్ ప్రకటనలో రైతులకు మోసం చేసిన కాంగ్రెస్
- బలాన్ని ఇస్తే పేగులు తెగేదాకా కొట్లాడుతాం
- రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- పట్టభద్రుల సమావేశంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రభాతవార్త సూర్యాపేట: నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండుసార్లు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. మూడవసారి కూడా గెలిపించండి. అభ్యర్థుల గుణగనాలను పరివీలించండి. విద్యావంతుడు ఎవరో పట్టభద్రులు ఆలోచించండి. విద్యావంతుడైన ఏనుగుల రాకేష్ భారీ మెజార్టీతో గెలిపించి ప్రతిపో పార్టీ నేతగా చట్టసభల్లో ప్రశ్నించే అవకాశాన్ని కల్పించాలని, అడుగడుగునా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో మంగళవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. నల్లగొండ, హాలియా, మిర్యాలగూడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని కడిగిపారేసే అభ్యర్థులను గెలిపించాలని, బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులను పక్కకు పెట్టాలని ఈ విషయంలో పట్టభద్రులు ఆలోచించాలన్నారు. విద్యావంతుడైన రాకేసన రెడ్డినీ గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై గళం విప్పుతారన్నారు.

వివరాలు 2లో..

# కళాశాలల్లో కళను నింపుతున్న దోస్త్



- డిగ్రీ కళాశాలలో 2016-17 విద్యా సంవత్సరం నుండి అమలు
- మూడు దశల్లో ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ
- విద్యార్థులు ఇష్టమైన కోర్సుల్లో చేరవచ్చు
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రతి సంవత్సరం ప్రభుత్వము విద్యారంగంలో కొత్తగా సాంకేతిక కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు నూతన టెక్నికల్ కోర్సులను ప్రవేశపెడుతున్నారు. దీంతో ఎక్కువ శాతం మంది ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు టెక్నికల్ కోర్సుల్లో చేరేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. డిగ్రీ కళాశాలలో అమలు చేస్తున్న కోర్సుల్లో చేరేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. ఇంటర్మీడియట్ పూర్తవగానే ఎక్కువ శాతం మంది విద్యార్థులు డిగ్రీలు చేరేందుకు ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ కళశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. టెక్నికల్ కోర్సులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు తోడ్పడుతున్నందున జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశంతో విద్యార్థులు, యువత టెక్నికల్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

2వ పేజీలో...







- పాఠశాలలో కరువైన కనీస సౌకర్యాలు
- తాత్కాలిక మరమత్తులు చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు
- ఆహ్లాదకరవాతావరణం లేక ప్రైవేటు పాఠశాలలకు మొగ్గు చూపుతున్న విద్యార్థులు
- విద్యార్థులు లేక మూత పడుతున్న ప్రభుత్వ పాఠశాలలు

# సమస్యల సుడిగుండంలో సరస్వతీ నిలయాలు

భువనగిరి, ప్రభాతవార్త : సేవలు కరువై ... వసతులు బరువై ... సమస్యల సుడిగుండంలో యాదాద్రి జిల్లాలో సరస్వతి నిలయాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యాభోధన అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదన్న సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్రభుత్వ పాఠశాలను చూసినా ఓడిన గేట్లు, నీటి వసతులు కరువై దుర్గంధం వెదజల్లుతున్నా మరుగుదొడ్లు మూత్రశాలలతో పాటు శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులు కూలిపోయిన ప్రహారీ గోడలు దర్శనమిస్తున్న

మధ్యపేజీలో...

# అవకాశమిస్తే అడుగడుగునా ప్రశ్నిస్తాం

మొదటి పేజీ తరువాయి



ప్రజాసేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. విద్యావంతులకు బీఆర్ఎస్ ప్రాధాన్యత కల్పించిన విషయం వేదిక పైన కూర్చున్న వారిని పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. సన్నధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. దశాబ్ద కాలం నిజాయితీగా పనిచేశామని బ్లాక్మెయిల్ దందా చేసే వారిని ఎన్నికల్లో తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలను అందజేస్తూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మంచి పాలన అందించిన



బీఆర్ఎస్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్కుకు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. సాగర్ ఆయకట్టు ఎండిపోతే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోక అన్నదాతలు ఆగమయ్యారన్నారు. సాగర్ ప్రాజెక్టును కెఆర్ఎంబికి అప్పజెప్పిన దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు అని అన్నారు. తెలంగాణను అగ్రగామిగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ అన్నారు. దేశంలోనే తెలంగాణ నెంబరన వన్ స్థానంలో నిలిచిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తమకు బలాన్ని ఇస్తే కొట్లాడుతామని, ప్రభుత్వ చర్యలను ఎండగడతామన్నారు. ఉమ్మడి నల్లగొండలోని మూడు జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మిర్యాలగూడను అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లాకు ఏమి చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలను నిర్వహించి అద్భుతంగా అభివృద్ధి సాధించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేశారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపారన్నారు. ప్రస్తుతము ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని రైతులను మోసగించారన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులను పెంచామని, 24 గంటలు విద్యుత్తు సరఫరా





చేశామని గుర్తు చేశారు. పట్టభద్రులు, పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే పి. రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో కళ కళను నింపుతున్న దోస్త్

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ప్రభుత్వము, ఉన్నత విద్యాశాఖ అధికారులు ముందుచూపుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పరిరక్షించేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచి అభివృద్ధి పరిచేందుకు దోస్త్‌ను ప్రవేశపెట్టింది. డిగ్రీలో ప్రవేశానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) వెబ్ సైట్‌ను ప్రారంభించింది. 2016-17 విద్యా సంవత్సరం నుండి ఈ విధానాన్ని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అమలు చేస్తున్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన కళాశాలలో, కోర్సుల్లో చేరే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం. వివిధ కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఉపయోగించుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ఈ విద్యా సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో మొదటి విడతగా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంది. అదే రీతిలో విద్యార్థులు కూడా కాలానుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను వెతుక్కుంటున్నారు. వారి అభిరుచికి అనుగుణంగా ఉపాధి కల్పించే కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైతం అందుబాటులోకి తెచ్చారు. ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈ మేరకు దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్‌ను కూడా ప్రకటించి అమలు చేస్తున్నారు. డిగ్రీ స్థాయిలో విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఉన్నత విద్యాశాఖ బెస్ట్ క్రెడిట్ సిస్టం (సిబిసిఎస్) అనుసరించి కోర్సులు ఎంపిక చేసే అవకాశం కల్పించింది. కోర్సులను ఎంచుకునేందుకు విద్యార్థులకు ఆప్షన్స్ కూడా ఇచ్చారు. దీంతో ఇష్టమైన కోర్సులో చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చు. మొదటగా కోర్సులో చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చు. మొదటగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు ఈ అవకాశం కలుగుతుంది. మే 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. జూన్ 25 వరకు మూడు విడతలుగా దరఖాస్తులను స్వీకరించేనున్నారు. ఆ తర్వాత వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు జరుగుతుంది. రెండు నెలల్లో దోస్త్ ప్రవేశాల ప్రక్రియ జరిపేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులతో కలకలలాడుతున్నాయి. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ఉన్నత విద్యాశాఖ అధికారులు కూడా దోస్త్ ప్రవేశాల ప్రక్రియపై విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులకు తెలియపరుస్తూ, ఉపాధి కోర్సుల ప్రాధాన్యతను వివరిస్తుండడంతో కోర్సుల్లో చేరుతున్నారు. దీంతో డిగ్రీ కళాశాలలకు మహర్దశ కలిగింది. మూతపడతాయి అనుకున్న డిగ్రీ కళాశాలలు సైతం విద్యార్థులతో నిండిపోతున్నాయి. ఈ క్రమంలో దోస్త్ విధానము ఎంతగానో లబ్ధిని కలిగించింది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో 83 డిగ్రీ కళాశాల ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ అంతా దోస్త్ విధానంలోనే కొనసాగించాలి. విద్యార్థులు ఇష్టమైన కళాశాల, కోర్సుల్లో చేరేందుకు దోస్త్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులంతా డిగ్రీలో దోస్త్ విధానంలో అడ్మిషన్ పొందవచ్చు. మొబైల్ ఫోన్ ఆధార్ అనుసంధానం చేసి ఉండి స్మార్ట్ ఫోన్ ఉన్నట్లయితే దోస్త్ వెబ్‌సైట్లో తేలికగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సంవత్సరం మొబైల్ యాప్ అందుబాటులోకి తెచ్చారు. తొందరగా, తేలికగా దరఖాస్తులు చేసుకోవచ్చు. సందేహాలు ఉంటే యూనివర్సిటీ హెల్ప్ లైన్‌ను సంప్రదించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా మొదటి విడతగా దరఖాస్తుల స్వీకరణ మే 6 నుంచి 29 వరకు గడువు ఇచ్చారు. రేపు ఆప్షన్లు మే 20 నుండి 30 వరకు అవకాశం ఉంది. సీట్ల కేటాయింపు మొదటి విడత జూన్ 6 నుంచి 13 వరకు గడువు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు జూన్ 6 నుండి 14 వరకు ఇచ్చుకోవచ్చు. సీట్ల కేటాయింపు జూన్ 18న ప్రకటించనున్నారు. మూడో విడత దరఖాస్తుల స్వీకరణ జూన్ 19 నుంచి 25 వరకు గడువు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు జూన్ 19 నుండి 26 వరకు ఇచ్చుకోవచ్చు. మూడో విడత సీట్ల కేటాయింపు జూన్ 29న చేయనున్నారు. ఇప్పటికే పలు డిగ్రీ కళాశాలలో దోస్త్ విధానంలో అడ్మిషన్ల ప్రక్రియ సమర్థవంతంగా అమలు జరుగుతుండడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం కూడా మరింతగా విద్యార్థుల సంఖ్యను పెంచి డిగ్రీ కళాశాలలను అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

# ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**- కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**ప్రభాతవార్త సూర్యాపేట:** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకొనుటకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (విఎఫ్‌సి)లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఇచ్చే శిక్షణకు వచ్చే ఉద్యోగులు, సిబ్బంది ఏదేని ఒక గుర్తింపు కార్డు చూపి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఈ నెల 22 నుండి 24 వరకు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# జిల్లా కేంద్రం ఆసుపత్రిలో అరకొర వైద్యం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో అరకొర వైద్యం అందుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. సిపిఎం జిల్లా బృందం మంగళవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుండి అనేక మంది వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి వస్తుంటారని, కానీ మెరుగైన వైద్యం అందడం లేదని, సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా అత్యవసర చికిత్స అవసరం అయితే హైదరాబాదుకు పంపించవలసిన పరిస్థితి ఉందని, వైద్యుల కొరత వల్ల జిల్లా కేంద్రం ఆసుపత్రిలో అరకొర వైద్యం అందుతుందని, అదేవిధంగా ఖాళీగా ఉన్న 20 మంది డాక్టర్ పోస్టులు, ఇద్దరి లాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి మెడికల్ కళాశాలకు అనుబంధమైన ఆసుపత్రి విస్తరణ పనులు జరగడం లేదని ఆలస్యం అవుతుందని వారన్నారు. నిత్యం ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలలో నమ్మకం కల్పించడంలో వైఫల్యం జరుగుతుందని గత మూడు రోజులుగా థైరాయిడ్ టెస్టులు ఆగిపోయాయని, టెక్నీషియన్స్ లేక రోగ నిర్ధారణ పరీక్షలు ఆలస్యం అవుతున్నాయని, అదేవిధంగా రోగులకు ఇచ్చే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు అన్నారు. ఆసుపత్రిని అభివృద్ధి చేయడం కోసం ఏర్పాటు చేసిన కమిటీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు కూడా అవకాశం కల్పించాలని వారు సూచించారు. ప్రస్తుతం ఉన్న మాతా శిశు కేంద్రాన్ని విడిగా నిర్మించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, చింతల శివ, ఒవల్దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మే 21 ప్రభాతవార్త

రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. చిన్నకొండూరు రోడ్డులో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డిసిసి సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్‌లు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థలకు నేరుగా నిధుల కేటాయించిన ఘనత రాజీవ్‌కే దక్కిందన్నారు. ఐటి రంగాన్ని ప్రపంచంలోనే భారత్‌కు సరైన గుర్తింపు తీసుకరావడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. రాజీవ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి



రవీందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఎండి.బాబా షరీఫ్, మొగుదాల రమేష్, జానీబాబు, బొబ్బిళ్ల మురళి, సందగళ్ల సతీష్, బొడిగె బాలక్రిష్ణ, బొంగు జంగయ్య, రాము, బొంగు శ్రీనివాస్,యాట సంతోష్ , మలిగె మల్లేశం, గోపాల్, అజయ్, యాదయ్య, కరీం, పోలోజు శ్రీనివాసచారి, రవి, వెంకటేశం, జింద్రు అంజిరెడ్డి, ఆవుల ఏసు, కొండూరు యాదయ్య, కురుమిద్దె యాదయ్య తదితరులున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

చౌటుప్పల్, మే 21 ప్రభాతవార్త



వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు క oచర్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పైలాన్ పార్కు ఆవరణలో వాకింగ్ కోసం వచ్చిన పట్టణ వాసులతో కలిసి ఆయన తమ ఓటు వేయాలని తమ వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల వెంకటరెడ్డి, గోశిక నరహరి, శివ, కనకాచారి తదితరులున్నారు.

## హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

చౌటుప్పల్, మే 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారిపై ఉన్న పలు హోటల్స్ పై జిల్లా ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డా॥ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటల్స్‌లో పాటిస్తున్న పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. వివిధ రకాలైన ఆహార శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తినుడగ్గ ఆహార పదార్ధాలను విక్రయించే వ్యాపారులు, పాలు, పెరుగు, కిరాణం, బేకరీ, స్వీట్, బియ్యం, మాంసం, చేపలు, కూరగాయలు విక్రయించే వ్యాపారులు సైతం ఫుడ్ లైసెన్స్‌ను పొందాలన్నారు. లేని వారికి నోటీసులు జారీ చేసి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.



## చోరీ జరిగిన సంఘటనలో వివరాల సేకరణ

సంస్థాన్‌నారాయణపురం, మే 21 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు వెంకులు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి ఇంట్లో బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న నాలుగు తులాల బంగారం, 55 తులాల వెండి అపహరణకు గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ జగన్ బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం చోరీ జరిగిన ఇంటిని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో తమకు సమాచారం అందించాలని, ఆరు బయట నిద్రించవద్దన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## చనిపోతూ ఆరుగురికి ప్రాణదానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పురపాలిక సంఘం 6వ వార్డు బహదూర్దరుపేటకు చెందిన జంపాల సుజాత(38) తాను చనిపోతూ మరో ఆరుగురికి ప్రాణదానం చేసింది. బహదూర్దరుపేట గ్రామ మాజీ సర్పంచి జంపాల దశరథ భార్య సుజాత రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైంది. చికిత్స నిమిత్తం సికింద్రాబాదులోని యశోద ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. అంతకు ముందే కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఆరుగురికి ప్రాణం పోసేలా అవయవ దానం చేసింది. సుజాత మృతిపట్ల ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బి.భిక్షమయ్య గౌడ్, మున్సిపల్ చెర్మన్ వి.శంకరయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరి శంకర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

సంస్థాన్‌నారాయణపురం, మే 21 ప్రభాతవార్త

నల్లగొండ,వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి బలపర్చిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నారాయణపురం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కలి రాజు, భాస్కర నర్సింహ, వంగరి రఘు, జగత్‌కుమార్, వెంకటాచారి, బండమీది కిరణ్, కొర్ర శంకర్ చౌహాన్, సంపతి సుధాకర్‌రెడ్డి, గొల్లూరి యాదగిరి, సుర్వి వెంకటేశం, కొండూరి బీరప్ప, జంగయ్య, వెంకటేశం, గిరి తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మోతే,21మే,ప్రభాతవార్త:



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమల పాలెం మండలంలోని పైనంపల్లి గ్రామానికి కంచె కొమరయ్య (38) గత వారం రోజుల క్రితం భార్య రమతో గొడవ పడ్డాడు.దీంతో ఆమె తన ముగ్గురు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లింది.అప్పటి నుండి మనస్థాపానికి గురైన కొమరయ్య సోమవారం రాత్రి ఉర్లుగొండ గ్రామ శివారులో తనకు తానుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పట్టుకొని కరెంటు షాక్‌తో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కొమరయ్య చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అతని భార్యతోపాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ మే 21 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఏఎస్ఐ బలరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులోగల శ్రీసాయి జనరల్ హాస్పటల్ ఒదు డాక్టర్‌గా శ్రీకాంత్‌బాబు (38) పని చేస్తునా ్నడు. శ్రీకాంత్‌బాబు స్వస్థలం నరసరావుపేట. గత 7 నెలల నుండి హుజూర్‌నగర్ పట్టణంలో డాక్టర్‌గా పని చేస్తున్న శ్రీకాంత్‌బాబు బుధవారం మధ్యాహ్న o తనపల ్సర్ మోటార్ సైకిల్‌పై మేళ్లచెరువులోని తన మిత్రుడి పుట్టినరోజు సందర్భంగా అక్కడకు వెళ్లి తిరిగి రాత్రి 9.30గం.ల సమయంలో ఇంటి కి వస్తుండగా మార్గమధ్యలో వేపలసింగారం గ్రామ శివారులోగల హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో అకస్మాత్తుగా గేదెలు రోడ్డుపైకి రావడంతో గేదెలను తపి ్పంచబోయి ప్రమాదవశా త్తు కింద పడి తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని అన్న దామచర్ల వేణుబాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## ఈదురు గాలులతో కోళ్లఫారం ధ్వంసం

త్రిపురారం,21మే,ప్రభాతవార్త:



మ ం డ ల ం ల ో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులతో మండలంలోని పలు చోట్ల తీవ్రంగా ఆస్తినష్టం జరిగింది. ఈదురు గాలులతోపాటు అకాల వర్షంతో పలు చోట్ల చెట్లు విరిగిపడి, ఇంటి కప్పులు గాలికి ఎగిరి పోయాయి. దుగ్గేపల్లి శివారులో గల వీరమల్ల రాజ బహదూర్‌గౌడ్‌కు చెందిన రెండు కోళ్ల ఫారంలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి.ఆ సమయంలో అక్కడ మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. దీంతో సుమారు రూ.15 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. చెట్లు విరిగి రహదారులపై పడటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పలువురు తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షంతో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

సంస్థాన్‌నారాయణపురం, మే 21 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం, లింగవారిగూడెం గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ట్రీ కటింగ్ చేస్తున్న దృష్ట్యా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం నెలకొంటుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం,మే21,ప్రభాతవార్త :

జిల్లాలో ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేటలో 8, తిరుమలగిరి, తుంగతుర్తి, నెమ్మికల్, నడిగూడెం, నేరేడుచర్ల, మఠంపల్లిలో ఒక్కొక్క పరీక్ష కేంద్రాన్ని కోదాడలో ఐదు పరీక్ష కేంద్రాలు, హుజూర్‌నగర్‌లో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష జరుగుతుందని అన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య సౌకర్యంతో పాటు విద్యుత్, త్రాగునీరు సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జూన్ 10న ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా జూన్ 11న ఎన్విరాల్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జరుగుతుందన్నారు. జూన్ 12న ఎతిక్స్ హ్యుమెన్ వాల్యూస్ పరీక్ష, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లను నియమించారు. తహసిల్దార్‌లు ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా వ్యవహరించనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణయ్యతెలిపారు. హాల్ టిక్కెట్లు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకుని హాల్ టిక్కెట్లను తీసుకోవచ్చు.

## కోడ్ ముగియగానే రేషన్ కార్డులు విడుదల చేయాలి

–సామాజిక కార్యకర్త గంధం సైదులు

మునగాల ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎన్నికల కోడ్ ముగియగానే కొత్త రేషన్ కార్డులను వెంటనే విడుదల చేయాలని మునగాల మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గత పదేళ్ల నుంచి నేటి వరకు తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తగా పెళ్లయిన వారు, రెండు కుటుంబాలుగా విడిపోయిన వారు, పిల్లలు పుట్టినప్పటికీ రేషన్ కార్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు సైతం దరఖాస్తు చేసుకున్న అవకాశం కూడా లేకుండా పోతుంది. గత ప్రభుత్వం కొత్త కార్డులు మంజూరు చేయకపోవడంతో పేద వర్గాల పిల్లలు కనీసం కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్‌గాని, ఫీజు మాఫీ గాని చేసుకోలేకపోయి వేల, లక్షల రూపాయలు ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలకు కూడా రేషన్ కార్డు అవసరం ఉంటుందన్నారు. వాటిని పొందేందుకు గాను ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని కోరుతున్నాను. ఎన్నికల కోడ్ ముగియగానే రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలని కోరుతున్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని, పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని, రాజీవ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పార సీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, షేక్ బాగ్దాద్, కంపాటి శీను, పిడతల శ్రీను, సైది బాబు, ప్రవీణ్, ముస్తఫా, యాకుబ్, జానీ, అలీ, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు నాగరాజు, శ్రీనివాసరావు, రాంప్రసాద్, రంగా శ్రీను సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

మునగాల ప్రభాతవార్త:



కలకోవ గ్రామంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పనస శంకర్ మాట్లాడుతూ.. ఈ దేశంలో సాంకేతిక తను అభివృద్ధి చేసిన దాంట్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ముందున్నారని అన్నారు. ఆయన భారత దేశ సౌభాతృత్వం సమగ్రత కోసం అహర్నిశలు పనిచేశారని, ఆయన తన ప్రాణాలు భారతదేశ కోసం అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పనస చిన్న శీను, పనస మైసయ్య, బొడ్డుపల్లి శ్రీను, కుడుముల వెంకటేశ్వర్లు, పులి రాంబాబు, జూకూరి ప్రవీణ్, దోంతగాని రవి, సిద్ధుల వీరయ్య, పనస తిరుపయ్య, జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## గ్రామాల్లో పోల్‌చిట్టీల పంపిణీ

నడిగూడెం,మే21,ప్రభాతవార్త :



ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో బీఎల్‌వోలు పోల్ చిట్టీలను పంపిణీ చేస్తున్నారు. మండలంలో 1,313మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లు ఉన్నారు. మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బీఎల్‌వోలు రెండు రోజులుగా గ్రామాల్లో పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో పోల్ చిట్టీల పంపిణీ పూర్తి అవుతుందని తహసిల్దార్ హేమమాలిని తెలిపారు.

## హరిహర క్షేత్రంలో అన్నదానం

నడిగూడెం,మే21,ప్రభాతవార్త :



మండలంలోని రత్నవరం గ్రామ శ్రీకోదండ రామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం యజ్ఞాలు, యాగాలు, అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు ఎంతో నిష్ఠతో కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాలను కన్నులవిందుగా తిలకించి భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిచగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వం

నడిగూడెం,మే21,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకే బోనస్ ఇస్తామని రైతులను మరోసారి మోసం చేసిందని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. యాసంగి సీజన్‌కు సంబంధించి క్వింటా సన్నధాన్యానికి రూ.500లు బోనస్ ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. యాసంగిలో ఎక్కువ శాతం రైతులు దొడ్డు ఒడ్లను పండించారని పేర్కొన్నారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇస్తే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో భారం పడుతుందని మరోసారి రైతులను మోసం చేశారని అన్నారు. సన్న వడ్లు యాసంగిలో సాగు చేసిన రైతుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. దీంతో రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. సబ్సిడీపై విత్తనాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున సరిపడా విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని సతీష్ కోరారు.

# కాంగ్రెస్ కమ్యూనిస్టుల కలయికతో మల్లన్న విజయం ఖాయం

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

*దేవరకొండ, మే 21, ప్రభాతవార్త:*

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సిపిఐ ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కోసం సిపిఐ, కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో పల్లా పర్వత్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో వచ్చిన ఈ ఉప ఎన్నికకు సిపిఐ రాష్ట్ర సమితిగా సంపూర్ణ మద్దతు ప్రకటించామని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీగా సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించామని అదే తరహాలో పట్టభద్రుల ఎన్నికల్లో సిపిఐ మద్దతు మల్లన్నను గెలుపిస్తామని అన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ 10ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను మోసం చేసిన విధంగా గతంలో ఏ ప్రభుత్వం మోసం చేయలేదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని తీన్మార్ మల్లన్నను బ్లాక్ మెయిలర్లు అని కెటిఆర్, హరీష్‌రావులు అనడం హాస్యాస్పదమని 10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని గజదొంగల్లాగా కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు కవిత రాష్ట్ర సంపదను దోచుకున్నారని అన్నారు. 317 జీవో సాకుగా చూపి ఉపాధ్యాయ బదిలీల్లో భార్య భర్తలను ఇబ్బందులకి గురిచేసి 20 మంది టీచర్ల చావుకు కారణమైన బిఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలను వల్లించినట్లేనని అన్నారు. ఈవిలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా. కుడుదుల నగేష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా బొడ్డుపల్లి వెంకటరమణ, తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్, మాజీ మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, పిఏపల్లి, ఎంపిపి పల్లపు రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి యునుస్, సిపిఐ నాయకులు రవీంద్ర శర్మ, నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జ్యోతి బస్, తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*నల్లగొండ అర్బన్, మే 21, ప్రభాతవార్త :*

సాంకేతిక విప్లవానికి ఆధ్యుడు రాజీవ్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేయడంతో పాటు ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాడని అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఆయన ఆశ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొజ్జ శంకర్, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, కన్నారావు, దుబ్బ మధు, గురిజ వెంకన్న, పిల్లి రమేష్ యాదవ్, నల్లగొండ అశోక్, గోగుల గణేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, నాగేశ్వరరావు, కంచర్ల ఆనంద్ రెడ్డిక, జహంగీర్, భైరు ప్రసాద్, జావిద్, వనపర్తి రామ్, సర్వర్, అజ్జు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ మెట్టు రాకేష్ గత కొంతకాలంగా పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే ఫిజియోథెరఫీ చికిత్స పొందుతున్నాడు. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఆ సంఘం సభ్యుడైన రాకేష్‌ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ. 10వేలు నగదును బాధితుడికి ఆర్థిక సాయంగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లొడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య, వంగూరి మల్లేష్, పాకాల నాగరాజు, పొలిమెర గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టువెంకన్న, పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి

*కేతేపల్లి, మే 21, ప్రభాతవార్త:*



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ లూర్థు మారయ్య కేతేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య పరిశీలించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరుగుతున్నటువంటి వస్తువుల ధరల గ్యాస్ వంటనూనెలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు అకాశాన్ని అంటుతున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి బతుకు దుర్భరం అవుతున్నది వ్యవసాయ కూలీల జీవనం దినదిన గండంగా మారింది అందుకే పెరుగుతున్న ధరల దృష్ట్యా ఉపాధి కూలీల వేతనం రోజుకు రూ. 600 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద ఎత్తున బకాయిలు పేరుకు పోయాయని గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం పరిచేసిన కార్మికులకు బిల్లులు రాకపోవడం మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, వీరబోయిన చౌడయ్య, జటంగి వెంకన్న, లింగయ్య, సావనమ్మ మట్టె బాలయ్య, మారగోని మల్లయ్య, జానయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, మే 21, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ సేవలు, దేశ అభివృద్ధికి వేసిన బాటలు మరువలేనివని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కొనియాడారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డులో ఆయన నివాసంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు అమోఘం

## గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్

చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు అమోఘమని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్‌గాంధీ వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టిన ప్రధాని రాజీవ్‌గాంధీ అని దేశం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఎంతో సేవచేశారని కొనియాడారు. యువత రాజీవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దుబ్బపద్మ కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, దేవస్థాన ఉత్సవ కమిటి చైర్మన్ బండ లింగస్వామి, సీనియర్ నాయకులు బండ అంజయ్య, సింగిల్‌విండో డైరక్టర్ దోర్నాల రామచంద్రం, దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ గోపగోని నరసింహ, నాయకులు చెరుకు రామలింగం, బుస్సు మధుసూదన్, బడే రవి, రెడపాక యాదయ్య, చెరుకు స్వామి, నక్కెర్తి శ్రీనివాస్, కుంభం భాషయ్య, మిద్దెల మదు, గోపగోని లింగస్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల యాదయ్య, నల్లగంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్నకు ఘనమైన నివాళులు

*నార్కట్‌పల్లి, మే 21 ప్రభాతవార్త*



భారత మాజి ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధి 33వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆయన సేవలను కోనియాడుతూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులుమాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల వెంకన్న స్రవంతి, జెరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య,బూర్గు జనార్ధన్, వేముల వెంకన్న, జాల సైదులు, సర్వర్, మాదాసు విజయ్, మాదాసు నర్సింహ్మా, చింటు, సమ్మద్, చందు, కొండల్ రెడ్డి, పుల్లెంల శ్రీను, జిల్లా చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోతులారంలో ఘనంగా కేదారేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

..ఆధ్యాత్మికతతో సమాజం సంపూర్ణంగా వికసిస్తుంది

....ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ



**మునుగోడు,21మే,ప్రభాతవార్త:**

మనిషి జీవించడానికి ఆహారంతో పాటు అలవాట్లు,సంప్రదాయాలు ,నీతి నియమాలు,నడవడిక ఎంతో ముఖ్యమని,మనిషి సంపూర్ణ వికాసానికి దైవ చింతన ఏకైక మార్గం అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ,సరస్వతి ఉపాసకులు,సంఖ్యా శాస్త్రనిపుణులు దైవజ్ఞ శర్మ అన్నారు.మునుగోడు మండలం కోతులారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదారేశ్వరస్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలలో భాగంగా నాభి శిల, బొడ్రాయి పండుగ,కంఠ మహేశ్వరబోనాలు సందర్భంగా రెండవ రోజు మంగళవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , ఆలయ కమిటి చైర్మన్ జాజుల అనిత శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా దైవజ్ఞ శర్మ హాజరై శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అనంతరంభక్తులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో శాంతి సౌభాగ్యం సంతోషం కలగాలంటే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. భక్తి మార్గంతో జీవితాలను చక్కదిద్దుకోవచ్చని ,జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ ఆలయం దివ్య క్షేత్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అతి పురాత దేవాలయాన్ని పున:నిర్మాణం చేసిన జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను, గ్రామస్తులను అభినందించారు. దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం కందుల నరసింహగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోతులారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ గౌడ్,నాయకులు జాజుల వెంకట్‌గౌడ్, జాజుల కోటయ్యగౌడ్, నల్ల నాగిరెడ్డి, గురుజ నరసింహగౌడ్, వట్టికోటి వెంకటేష్, మారగాని శ్రీనివాస్‌రావు, కందుల నరసింహగౌడ్, జగదీష్, ఎల్లంకి లింగస్వామి,జాజుల జలంధర్,బత్తుల లింగస్వామి, కందుల లింగస్వామి,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.




# స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

**చండూరు,21మే,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.చండూరు మున్సిపాలిటీలో 2వ వార్డులోని మార్కెట్ యార్డులో మాజి ప్రధాని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లెట్ల మారయ్య,వడ్డేపల్లి భాస్కర్,గండూరి నరసింహ, నల్ల సత్యనారాయణ రాజు, ఇరిగి శంకర్,బురకల దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా మేమున్నాంటూ



మృతుడి కుటుంబానికి రూ. 35వేలు నగదు సాయం

**చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త:**

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మేమున్నామంటూ ఆర్థిక భరోసానిచ్చి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగుళ్ళ వెంకటేశం గౌడ్ ఈనెల 12న గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి నివాసానికి వెళ్ళి వెంకటేశం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ద్వారా సేకరించిన రూ. 35వేలు నగదును మృతుడి భార్య బాలమణి, కుమారుడు శివకుమార్‌లకు ఆర్థిక సాయంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వెంకటేశం మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. నగదు అందజేసిన వారిలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహగౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కొయగూర నర్సింహ, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు మహ్మద్ వాజీద్, రైబస మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గోపగోని నర్సింహ, మాజీ కోఆప్టెడ్ సభ్యుడు బుస్సు భిక్షపతి, నాయకులు బొడిగె రవీందర్, అంతటి సత్తయ్య, యువజన నాయకుడు నమ్ముల అనిల్ గౌడ్, పానుగుళ్ళ అశోక్ తదితరులు ఉన్నారు.

# నారిమల్ల నాగార్జున మృతి బాధాకరం

..10వేలు ఆర్థిక సహాయం అందజేత

..ఉజ్జిని నరేందర్‌రావు



**చింతపల్లి,21మే,ప్రభాతవార్త:** నారిమల్ల నాగార్జున మృతి బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్జిని నరేందర్‌రావు అన్నారు. చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన నారిమల్ల నాగార్జున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం నరేందర్‌రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగమల్ల యాదగిరి,ఆదిరాల కృష్ణయ్య, కంబాలపల్లి జంగయ్య, గుండెబోయిన సైదులు,గుణమోని జంగయ్య,నారిమళ్ల శ్రీనివాస్,నారిమళ్ల రామస్వామి,రహీం,సుందరయ్య, కంబాలపల్లి ముత్తు, కృష్ణపరి ,తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ఉయ్యాల నాగరాజు గౌడ్

**చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త:**



క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాకి వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మంగళవారం ఆయన పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హాకీ కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్, జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన, ఉయ్యాల లింగస్వామి, పాకాల లింగస్వామి, ఉయ్యాల నరేష్, జన్నపాల కిషన్, రాచమల్ల శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి


**మునుగోడు,21మే,ప్రభాతవార్త:**



భారత దేశ మాజి ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మండల నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క వెంకన్న,నకిరేకంటి యాదయ్య, నడింపల్లి యాదగిరి, జక్కల శ్రీను, పాలకూరి యాదయ్య, మాదగోని రాజేష్, చెరుకుపల్లి వెంకన్న, కుంభం చెన్నారెడ్డి, దేవలోకం, స్వామి,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**సంస్థాన్‌నారాయణపురం, మే 21 ప్రభాతవార్త**



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నుఉ గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా నాయకులు వెనుముల శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సర్వేల్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్, చిలుకరాజు రాజు, సుక్క స్వామి, చెరుకు నరేష్, గుండె రాజేష్, ఎల్లంకి సాయి, ఎల్లంకి శ్రీశైలం తదితరులున్నారు.

# ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**బీబీనగర్, మే 21 ప్రభాతవార్త**

బిజెపి బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరుతూ మేడ్చల్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బీబీనగర్‌లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభకార్, రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్, కడెం పాండు, వెంపటి సుదర్శన్, కాసుల శ్రీధర్ తదితరులున్నారు.



# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

ప్రేమేందర్ గెలుపు ఖాయం - కొరివి శంకర్

నార్కట్పల్లి, మే 21 ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వంలో మోద సారధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యమని, ఆయన సారధ్యంలోనే భారత దేశంలో ప్రపంచంలోనే అగ్రశ్రేణిలో నిలుస్తుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉందని , ఆ నమ్మకంతోనే పట్టభద్రులు బిజెపికి పట్టం కడతారని నమ్మకం వ్యక్తం చేశారు మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్.నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెలీ ్స ఉప ఎన్నికల్లో భాగంగా భారతీయజనతాపార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కొసం చెర్వుగట్టు దేవస్థానంలో మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ షాద్ నగర్ ఎమ్మెల్యేగా పోటీచేసిన అభ్యర్థి అందె బాబయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒటరు దేశానికి యోడీ సారధ్యం అవసరమని కోరుకుంటున్నందున గెలుపు పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో



జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్, వనం శంకర్, వడ్డెగోని రామలింగం, నోముల నాగరాజు, కల్లూరు కార్తీక్, సామ హర్షవర్ధన్ , మండల నాయకులు పనస ఉపేందర్, పాలకూరి రమేష్, జమాండ్ల నవీన్ రెడ్డి, రావుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.




## మంద దేవయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

కేతేపల్లి, మే 21, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంద దేవయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వారు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి సుధాకర్రెడ్డి, పల్నాటి వర్తక్రెడ్డి, రాచకొండ శ్రీను, మునగ లింగమూర్తి, కంచుగుట్ల మల్లేష్, కత్తుల వీరు, ఉయ్యాల అంజయ్య, రాచకొండ తిరుపతయ్య, ఎలిజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

: మాజీ ఎమ్మెల్యే జూలకంటి

ఎంఎల్సి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఎం పూర్తి మద్దతు




**చిట్యాల, మే21, ప్రభాతవార్త:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తమపూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియా కూటమిలో సిపిఎం భాగస్వామిగా ఉన్నందున ఇక్కడ కాంగ్రెస్ బలపరిచే తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. సన్న, దొడ్డు వడ్లు అనే తేడాలేకుండా అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 500లు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని కోరారు. ఎన్నికల హామీలను అమలు పర్చాలని, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, మంగారెడ్డి, డి.అశోక్రెడ్డి, రాంరెడ్డి, ఐతరాజు నర్సింహా, పామనగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, పాల్గొన్నారు.

## పారదర్శకంగా పరీక్షలు, త్వరితగతిన ఫలితాలు

ఎంజియు ఉపకులపతి గోపాల్ రెడ్డి



**నార్కట్పల్లి, మే 21 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడంతోపాటు ఫలితాలను కూడా త్వరితగతిన విడుదల చేయడంలో విశ్వవిద్యాలయం ఎల్లవేళలా ముందుంటుందని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం బిఎడ్ సెమిస్టర్ 1, డిగ్రీ బ్యాక్లాగ్ పరక్షల ఫలితాలను ఉపకులపతి గోపాల్ రెడ్డి పరక్షల నియంత్రణ అధికారి డా॥జి.ఉపేందర్ రెడ్డి, జిరిస్ట్రార్ అఉలవాల రవి, లక్ష్మీ ప్రభలతో కలిసి తన ఛెంబర్లో విడుదల చేశారు.బిఈడిలో 2620 మంది విద్యార్థులకు గాను 1828 మంది ఉత్తీర్ణులు కాగా, 789 మంది ప్రమోట్ అయ్యారు, సంవత్సరంవారి డిగ్రీ బ్యాక్లాగ్ ఫలితాలలో మొదటి సంవత్సరం 443 మందికి 198, రెండవ సంవత్సరం 549 మందికి 251 మంది, మూడవ సంవత్సరంలో 1051 మందికి గాను 556 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.సకాలంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు ఫలితాలను కూడా విడుదల చేసేందుకు కృషి చేసిన అధికారుల కార్యదక్షతను ఆయన అభినందించారు.

# పలువురి పరామర్శ

చిట్యాల, మే21, ప్రభాతవార్త:

చిట్యాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి పత్రికా విలేకరి పాటి మోహన్రెడ్డిల తల్లి అనసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేమలు వీరేశం ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా మోహన్రెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, మారగోని ఆంజనేయులు గౌడ్, పోకల దేవదాస్, కాటం వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనసూయమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు జడల ఆదిమల్లయ్య యాదవ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, తదితరులు ఉన్నారు. సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు



చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు అనసూయమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముదిరెడ్డి, సుధాకర్రెడ్డి, జిట్టా నగేష్, సరోజ, అవిశెట్టి శంకరయ్య, పామనుగుల అచ్చాలు, షీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాస్, ఐతరాజు నరసింహా, స్వామి తదితరులు ఉన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**నార్కట్పల్లి, మే 21 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ 6వ వార్షికోత్సవ కళ్యాణ మహక్షత్సవ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.కార్యక్రమాలలో భాగంగా మహా అన్నప్రసాద దాతలైన గడగోజు కృషణమాచారి (ఏఎస్ఐ) విజయలక్ష్మి దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఆలయ అర్చకులు మరియు కమిటి సభ్యులు వారి నివాసానికి వెళ్ళి ఆహ్వాన పత్రికను అందజేశారు.కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు , సంకోజు వాసు, ఆకవరం రవీంద్రాచారి, ప్ర.కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసాచారి, గడగోజు సత్యం తదితరులు పాల్గొన్నారు.



## కేతేపల్లిలో ఉపాధి తనిఖీ సమావేశం

కేతేపల్లి, మే 21, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ జరుగుతుందని కేతేపల్లి మండల అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస్రావు తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మంగళవారం ఆడిట్ బృందం గ్రామపంచాయతీలకు వెళ్ళి గ్రామపంచాయతీల వారిగా ఈ తనిఖీ నిర్వహిస్తారని మూడు రోజుల వరకు ఉపాధి హామీ కూలీలు చేసిన పనులపై ఆడిట్ బృందం వారు తనిఖీ చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ యస్ఆర్పి కాశయ్య, యంపిఓ నాగమణి, ఏపిఓ సురేందర్, ఈసి లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన నకిరెకంటి అశోక్ అభినందించిన ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట, మే21 ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరెకంటి (ఎర్రోళ్ళ) అశోక్ రాజకీయాల్లో దివ్యాంగుల భాగస్వామ్య ం-తెలంగాణలో అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ను సాధించాడు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం తన నివాసానికి అశోక్ను పిలిపించుకుని ఆయనను అభింనం దించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ నేటి యువత అశోక్ను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు. దివ్యాం గుడైన అశోక్ తెలంగాణ ఉద్యమనేతగా, బిఆరెస్ గ్రామశాఖ మాజీ అద్యక్షుడిగా పనిచేసాడు. డాక్టరేట్ సాధించిన ఆయనను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నోముల గోపాల్, జినుక గోవర్ధన్ పాల్గొన్నారు.



# సమస్యల సుడిగుండంలో
# సరస్వతీ నిలయాలు



మొదటి పేజీ తరువాయి

సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పనకు యేటా లక్షలు కరుగతీస్తున్నారే తప్ప లక్ష్యం ఆశించిన స్థాయిలో నెరవేరకపోతుండడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందే తప్ప విద్యార్థుల సమస్యలు మాత్రం తీరని వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిల్లా పరిధిలోని అనేక పాఠశాలల్లో కనీసం తాగునీటి సరఫరా చేయలేని పరిస్థితులు సైతం లేకపోలేదు. బాలికలు బాత్రూంకు వెళ్ళడానికి మూత్రశాలలకు గేట్లు లేకపోవడం ఒక ఎత్తు అయితే వాటిని శుభ్రం చేసే నాధుడే పాఠశాలల్లో కరువవ్వడంతో అనధికాలంలోనే చేసిన మరమ్మత్తులు శిథిలావస్థకు చేరుకుంటున్నాయే తప్ప విద్యార్థుల సమస్యలు తీరడం లేదు. జిల్లాలోని గుండాల మండలం మరిపడిగ పాఠశాల ఆవరణ నుంచే ఐ టెన్షన్ విద్యుత్ వైర్లు వెళ్ళి తరుచూ విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుని అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమని కాలం వెళ్ళదీస్తున్న కనికరం చూపే అధికారులే కరువయ్యారు. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని పాఠశాలల్లో నెలకొన్నాయి. లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించ తలపెట్టిన తరగతి గదుల నిర్మాణాలు సైతం నిధుల లేమితో అసంపూర్తిగానే నిలిచిపోవంతో విద్యార్థుల సంఖ్యకు









వసతి లేని నల్లాలు, చెత్తా చెదారంతో నిండిపోయిన పాఠశాల ఆవరణలు, కూలిపోయిన ప్రహరీ గోడలు దర్శనమిస్తున్నా అటు వైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యారని ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... పాఠశాల ఆవరణలో నెలకొన్న చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి గత ప్రభుత్వం 2017లో స్కావెంజర్‌లను నియమించింది. ఇందులో ప్రాథమికోన్నత పాఠశాలలో నియమించిన వ్యక్తులకు రూ.2వేల చొప్పున, ఉన్నత పాఠశాలలో నియమించిన వారికి సర్వశిక్ష అభియాన్ నుంచి నెలకు రూ.2500ల చొప్పున చెల్లించేవారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు కొంత శుభ్రంగా కనిపించేవి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 636 స్కూల్‌లో 730 మంది స్కావెంచర్‌లను ఆర్సీనెం.2191పై 2017ను అనుసరించి మే 30 2017న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మేరకు ప్రభుత్వ పాఠశాలలో స్కావెంచర్‌లు విధులు నిర్వహించి పాఠశాల ఆవరణను శుభ్రం చేసేది. గత కొన్ని సంవత్సరాల క్రితం వీరిని తొలగించడంతో ప్రభుత్వ పాఠశాలలన్ని చెత్తా చెదారంతోనే నిండిపోయాయి. దీనికి తోడు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 712 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 481 ప్రాథమిక పాఠశాలలు, 68 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 163 ఉన్నత పాఠశాలలతో పాటు 11 కేజీబీవీ, 7 మోడల్ స్కూల్స్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకు గాను జిల్లాలో 3465 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా .. 2832 మంది పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఇటు ఒకవైపు వసతులు కరువై, మరోవైపు సేవలు భరువై సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయి. గుండాల మండలంలోని మరిపడిగ, సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల డోర్లు ఊడిపోవడమే కాకుండా ప్రహరీ









అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో ఆరుబయట చెట్లకిందనే విద్యాభోధన చేయాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదిలోనే విద్యాభోధన జరుగుతుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని, అటు పాఠశాల అధ్యాపకులు, ఇటు విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్న సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. ప్రహరీ గోడలు లేక మూగజీవాలు పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయి. ప్రతి యేటా ప్రభుత్వం పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం లక్షలాది రూపాయలను మంజూరు చేస్తున్నా అనధికాలంలోనే చేసిన మరమ్మత్తులు శిథిలావస్థకు చేరుకుంటుండడంతో చేసిన మరమ్మత్తులపై అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందో ఇట్టే అవఘుతం అవుతుంది. ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ విలువైన కంప్యూటర్లు, డిజిటల్ ధరలు, గ్రంధాలయ పుస్తకాలు, యూపీఎస్ బ్యాటరీలను పంపిణీ చేస్తున్నా నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో పాటు అనేక పాఠశాలలకు ప్రహరీ గోడలు, గేట్ల వసతి లేకపోవడంతో సర్కారు బడులకే రక్షణ కరువైన వాతావరణం కనిపిస్తుంది. ఏ పాఠశాలలో చూసినా మరుగుదొడ్ల గేట్లు, నీటి

గోడలు కూలిపోయి యేండ్లు గడిచిపోతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇదే పరిస్థితి ఈ మండలంలోని అనేక గ్రామాల్లో నెలకొంది. మౌళిక సదుపాయాలు కరువై విద్యార్థులు ప్రైవేటు పాఠశాల వైపు మొగ్గు చూపడంతో మండలంలోని బుజ్జుబావి పాఠశాల మూతపడింది. అదే అడ్డగూడూరు మండలంలో 6 ఉన్నత పాఠశాలలు ఉండగా విద్యార్థులు లేక 1 మూతపడింది. అలాగే 19 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 2 పాఠశాలలను మూసి వేశారు. తుర్కపల్లి మండలంలో 7 పాఠశాలల్లో ప్రహరీ గోడ లేకపోవడంతో మూగజీవాలు ఆ పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయి. చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామపరిధిలో బొర్రోళ్లగూడెం, గుండ్లబావిగ్రామంలో విద్యార్థులు పాఠశాలలు మూతబడ్డాయి. రామన్నపేట మండల కేంద్రంలో హరిజనవాడలోని పీఎస్ పాఠశాలలో గేట్లు లేకపోవడంతో పాటు తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇదే పరిస్థితి బాలికోన్నత పాఠశాలలో నెలకొంది. రాజాపేట మండలంలో 14 ఉన్నత పాఠశాలలు, 26 పీఎస్, ఒకటి యూపీఎస్ పాఠశాలలు ఉండగా .. బేగంపేటలో ఉన్నత పాఠశాల చాలా గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేక మూతబడ్డాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద ప్రభుత్వం మంజూరు చేసే లక్షలాది రూపాయలను, పక్కా మరమ్మత్తులను చేపట్టడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం ఏ మేరకు అధికార యంత్రాంగం స్పందించి అడుగులు వేస్తుందో వేచి చూడాల్సిందే.









# పంచాయతీల్లో
# పైసల్లేవ్..!

- అరకొర నిధులతో సర్దుకుంటున్న పంచాయతీ ప్రత్యేక అధికారులు
- తాత్కాలిక అవసరాలకు అప్పు చేయాల్సి వస్తుంది
- కార్యదర్శులు ఆవేదన
- గతంలో చేసిన పనులకు బిల్లులు లేవని మాజీ సర్పంచులు ఆవేదన




**శాలిగౌరారం ప్రభాతవార్త:** అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల హడావుడి దాదాపు ముగిసిపోయింది. పట్టభద్రుల ఎన్నికలు వారంలోగా పూర్తికావస్తాయి కానీ నిధులు లేమితో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్‌ల పాలన గడువు ముగిసిపోగా ప్రత్యేక అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు. గ్రామ కార్యదర్శులు క్షేత్రస్థాయి నిర్వహణలో, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ పాలన సాగుతుంది. వీరి పాలనకు ముందే పంచాయతీ ఖాతాలు ఖాళీ అయిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందజేయకపోవడంతో ప్రత్యేక పాలన మొక్కుబడిగా మారింది. పంచాయతీల కనీస అవసరాలు తీర్చే బాధ్యత కార్యదర్శులకు పడింది. శాలిగౌరారం మండలంలో 24 గ్రామాలు ఉండగా వాటికి 24 మంది కార్యదర్శులు ఉన్నారు. అయితే గ్రామాల పరిపాలన చేయడానికి వసతుల కల్పన కల్పించడంలో నిధులు లేమి సమస్య ఎదురవుతుందని వాపోతున్నారు.

### మూడు ఖాతాలు ఖాళీ

గ్రామపంచాయతీలో మూడు రకాల ఖాతాలు ఉంటాయి. ఒకటి ఆస్తి పనులు జమ చేసుకునే ఖాతా. గ్రామాల్లో ఆస్తిపన్ను వసూల్ అంతంత మాత్రమే జరగడం, ఖర్చు నాలుగింతలు ఉండడంతో ఇవి ఎప్పుడు ఖాళీగానే ఉంటాయి. ఇక రెండోది ఎస్ఎఫ్‌సి(స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) ఖాతా. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక గ్రాంట్లు వంటివి జమ చేస్తారు. ఈ రెండు ఖాతాల్లో జమ అయ్యే మొత్తం ట్రెజరీ ద్వారా డ్రా చేయాల్సి ఉంటుంది. మూడోది 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించినది. కేంద్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు గ్రామ జనాభా ఆధారంగా నిధులు అందజేస్తుంది. ప్రతి నాలుగు నెలలకు ఒసారి వీటిని అందజేస్తారు. ఈ నిధులు మాత్రమే పంచాయతీలకు అందుతుండగా వాటిని ప్రత్యేక సూచనల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. స్టేట్ ఫైనాన్స్ నిధులు చాలా రోజుల నుండి అందడం లేదు. నిబంధనల మేరకు ఖర్చు చేయని నిధులు ఆయా ఖాతాలో మిగిలిపోగా కొన్ని గ్రామపంచాయతీలో మార్చిలో వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకుందని తెలుస్తోంది.

### అప్పుల పాలైన కార్యదర్శులు

గ్రామపంచాయతీలో ట్రాక్టర్ కంతుల చెల్లింపు కార్మిక వేతనాలు తాగునీటి సరఫరా నిర్వహణ పారిశుద్ధ వీధిలైట్ల నిర్వహణ పనుల కోసం నిధులు అందక కార్యదర్శులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సమస్యలను ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు తెలిపారు. నిధులు ఎలా సమకూర్చుకోవాలి తెలియక సతమ తవుతున్నారు. గ్రామాల్వో ఎవరితోనైనా సర్దుబాటు పాటు చేయండి అంటూ తెలుస్తుంది. కార్యదర్శులు ఇప్పటికే ఒక్కో పంచా యతీ నుండి లక్షల రూపాయల వరకు అప్పు చేసి ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. కానీ పంచాయతీలో గత నాలుగు నెలలుగా పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు ఆందోళన బాట పట్టాల్సి వస్తుంది. దీంతో పారిశుద్ధ్య నిర్వహణ గ్రామాల్లో కష్టమవుతుంది.





# రెండు లక్షల ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్‌ది మోసాల ప్రభుత్వం
- విద్యావంతుడికి, బ్లాక్ మెయిలర్ మధ్యే పోటీ
- కృష్ణాను కేఆర్ఎంబీకి అప్పజెప్పిన దద్దమ్మలు కాంగ్రెస్
- సన్నాలకే రూ. 500 బోనస్.. ఇది మరోమోసం

**హాలియా, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం హాలియాలోని లక్ష్మినర్సింహ్మా గార్డెన్స్‌లో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించినట్లుగా ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కల్పించినట్లు నిరూపిస్తే రాజీనామా చేసేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఆరు నెలల్లో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఇంటర్వ్యూలు చేయకుండా ఉద్యోగాల భర్తీ ఎలా సాధ్యమో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది మోసాల కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజలను మోసం చేయడం దానికి అలవాటేనని దుయ్యబట్టారు. ఇకపై మోసపోకుండా పట్టభద్రుల ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను ఓటేసి శాసన మండలికి పంపాలని తీర్మానించారు. విద్యావంతుడైన బీఆర్ఎస్ అభ్యర్థికి, బ్లాక్ మెయిలరైన కాంగ్రెస్ అభ్యర్థికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎవరి పక్షం ఉండాలో పట్టభద్రులు ఆలోచించుకోవాలన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ప్రభుత్వాన్ని సవాల్ చేసే శక్తి కలిగిన, సమస్యలపై అవగాహన ఉన్న రాకేష్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. చేసిన పనిని చెప్పుకోలేక గత ఎన్నికల్లో 1.8 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయామని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసపు మాటలు, అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టినట్లు తెలిపారు. వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం మరో మోసమన్నారు. రాష్ట్రంలో సుమారు 70 శాతం దొడ్డు ధాన్యం రైతులు పండిస్తున్నట్లు తెలిపారు. సాగర్ ఆయకట్టు ఎండిపోతే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకపోగా సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీ అప్పజెప్పిన దద్దమ్మలు కాంగ్రెస్ వారన్నారు. రేవంత్‌రెడ్డి పాలన అంతా మోసమేనని, చివరికి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాందీలు కూడా మహాలక్ష్మి పథకం అమలైనట్లు పచ్చి అబద్ధాలాడుతున్నట్లు విమర్శించారు. తెలంగాణను అగ్రగామిగా నిలిచిన దర్శనికుడు మన కేసీఆర్ అన్నారు.



అదేవిధంగా అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాలుతూ నిరుద్యోగుల కోసం చట్టసభల్లో అవగాహనతో ప్రశ్నించే గొంతునవుతానని, జీవో 46 రద్దు కోసం పోరాడుతానన్నారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అధ్యక్షతన వహించగా కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, భూపారెడ్డి, కృష్ణారెడ్డి, గాదరి కిషోర్, రాంచందర్‌నాయక్, కర్ణ ప్రభాకర్, రాజీవ్‌సాగర్, గోన విష్ణువర్ధన్‌రావు, విజయేందర్‌రెడ్డి, కడారి అంజయ్యయాదవ్, కేవీ రామారావు, జయమ్మ, సుమతి పురుషోత్తం, సూర్యభాష్యానాయక్, సుందర్‌రెడ్డి, వర్రా వెంకట్‌రెడ్డి, ఎన్. సుధాకర్, పి. డేవిడ్, కూరాకు వెంకటేశ్వరు , పిడిగం నాగయ్య, రవినాయక్, శ్రీనివాసరెడ్డి, పెద్దిరాజు, జువాజి వెంకటేశ్వర్లు, ఎక్కలూరి శ్రీనివాసరెడ్డి, సురబి రాంబాబు, నడ్డి లింగయ్య, ఎంపీటీసీ వెంకటయ్య, ఉడ్తూరి శ్రీనివాసరెడ్డి, పంగా లక్ష్మణ్ తదితరులు పాల్గొంన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- అధికారం పోయినా పోరాడే తత్వం అగదు..
- రేవంత్ రెడ్డివి సన్యాసి మాటలే..
- ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

**మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త**

కేసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో సమగ్ర సమ్మిలిత అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ మంగళవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన పట్టణంలోని ఎస్వీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, భీమా అందించి వ్యవసాయంతో పాటు ఐటి రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి గృహలక్ష్మి,విద్యార్థినిలకు స్కూటి, 4వేల పెన్షన్ తదితర హామీలు వంద రోజుల్లో పూర్తి చేస్తామని మాట తప్పినట్లు ఆరోపించారు. 2014కు ముందు 24లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేస్తేమాజీ సిఎం కేసిఆర్ పాలనలో 1 కోటి 50లక్షల టన్నుల ధాన్యం దిగుబడి చేసే స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఐటి ఎగుమతులు మూడు రెట్లు పెంచినట్లు చెప్పారు.అరు గ్యారెంటి పథకాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి



వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ భరోసా సహా ఇతర పథకాలు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 85శాతం దొడ్డు వడ్లు సాగైతే కేవలం సన్నాలకు బోనస్ ఇస్తామన్నడం మోసపూరితప్రకటన అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మాటలకు భాస్కర్‌రావు లాంటి గొప్ప నాయకున్ని మిర్యాలగూడ కోల్పోయిందని, మరోసారి మోసపోవద్దని కోరారు.పట్టభద్రులంతా ఇంజనీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రాకేష్‌రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి బ్లాక్ మెయిలర్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, నాగర్‌కర్నూల్, నల్లగొండ ఎంపి అభ్యర్థులు అర్ఎస్ ప్రవీణ్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్,



మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి,గాదర కిశోక్, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఇంతియాజ్, మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, నాయకులు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, చౌగాని బిక్షంగౌడ్, పునాటి లక్ష్మినారాయణ, గంగుల బిక్షంయాదవ్, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావుతోపాటు, మెండికత్తి లింగయ్య, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.





# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మార్నింగ్‌వాక్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి ప్రచారం

*మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త*





ఒక్కసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పెద్దల సభలో ప్రజా గొంతునై పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్, ఖమ్మం, నల్లగొండ భారాస ఎ మ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాజే ష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం ఉదయం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, పాలమూరు నాయకులతో కలిసి స్థానిక ప్రభుత్వ జూ నియ ర్‌కళాశాల, నా గార్జు నడిగ్రీకళాశాల, ఎన్ఎస్‌పి మైదానంలో మార్నింగ్ వాకర్స్‌తో ముచ్చటించి క్రికెట్ సటిల్ ఆడారు. ఈ సందర్భంగా వారిని కలిసి ఓట్లను అ భ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను రాజకీయ నాయకుడిగానే కాకుండా విద్యావంతుడిగా సామాజిక స్పృహతో పలు కార్యక్రమాలుచేపట్టినట్లు తెలిపారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడి రాజీవ్‌సాగర్, 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, 28వ వార్డుఇంచార్జి గంగుల బిక్షంయాదవ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, దుర్గాప్రసాద్, విష్ణులతో పాటు ఫీజికల్ డైరెక్టర్లు కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటరత్నం, ఇక్బాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌నగర్‌ను సందర్శించిన సెంట్రల్ సర్వీస్ బృందం

*మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీని మంగళవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అసిస్టెంట్ బృంద ంసందర్శించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ప్రోగ్రాం కోసం గ్రామ అటాచ్‌మెంట్ మాడ్యుల్‌పై గ్రామాభివృద్ధి గురించి అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామ జనాభా, గృహాల సంఖ్య, తాగునీటి సరఫరా, 24గంటల విద్యుత్ సరఫరా, గ్రామస్తుల జీవనోపాధి, ఉపాధి హామీల పనుల అమలు, అంగన్‌వాడీ సెంటర్ పనితీరు, అమ్మ ఆదర్శ పాఠశాల యూనిఫాం కుట్టడం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరంట్రైనింగ్ బృందం శక్తి సింగ్, శివకుమార్, సరస్వతి, లోకేష్‌కుమార్, జబ్బర్‌ఖాన్‌లకు మర్యాదపూర్వకంగా మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంఆఓ బాలాజీనాయక్, ఎంపిఓ పద్మ, ఎపిఓ కళావతి, పంచాయతీ కార్యదర్శి గజ్జల అనితలు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు.



# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త*

దేశ ప్రజలకు రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేవని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. రాజీవ్‌గాంధీవర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్స హించినఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు అజారుద్దీన్, ఆరీఫ్, ఎండి సలీం, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కోటా శ్రీనివాస్‌రావు, మైబెల్లి, బసవయ్యగౌడ్, చిలుకల మురళీయాదవ్, వెంకటేష్‌గౌడ్, కుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

*త్రిపురారం,21మే,ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి పెద్దల సభకు పంపాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం ఎంపిపి అనుముల పాండమ్మ నివాసంలో జరిగిన బూత్ స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో1962 ఓటర్లకు ఏర్పాటు చేసిన 2 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 27న ఉదయం 8 నుండి 4 గంటల వరకు జరిగే పోలింగ్‌లో ముఖ్య నాయకులు,కార్యకర్తలు తమతమ గ్రామాలలో ఉన్న పట్టభద్రులను పోలింగ్‌లో భాగస్వాములను చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితాను పరిశీలించి గ్రామాల వారిగా ఓటర్లను గుర్తించి పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలన్నారు. అంతకుముందు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గట్టు యాదగిరి, ఏఎంసి మాజీ చైర్మన్లు చంద్రారెడ్డి, బహునూతల నరేందర్, నాయకులు అనంతరెడ్డి, రాంచంద్రయ్య, మర్రి భరత్‌రెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, ఫాక్స్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, వెంకటరెడ్డి, నాగేష్ యాదవ్, అనిల్, ఉన్నారు.



## మిర్యాలగూడ వార్త

# రాజీవ్‌గాంధీ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి

## -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త*



మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భార్గవ్‌మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్‌చైర్మన్ మెరుగు రోశయ్య, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, కౌన్సిలర్లు మల్లం రమేష్, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, బంటు రమేష్, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎండి ఖాదర్, అమృతం సత్యం, ఉబ్బపల్లి మధు, బంటు శ్రీనివాస్, వెంకట్రాములుయాదవ్, గొంగిడి సైదిరెడ్డి, మామిడాల ఎల్లమ్మ, కోల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,21మే,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన బైరం (జార్జి) రవి సతీమణి దేవేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మజ్జిగపు వెంకటరెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, నాగుల్ మీరా, చింతకాయల యాదయ్య, తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మినర్సింహస్వామి జయంతి ఉత్సవాలు ప్రారంభం

*మెల్లచెరువు మే 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీలక్ష్మినర ్సింహస్వామి జయంతి మహోత్సవ కార్యక్రమాలు మంగళవారం వైభవరగా ప్రారంభమయా ్యయి. శ్రీవిశ్వక్సేనారాధన, అగ్ని ప్రతిష్ట హోమం, పూజించిన జలంతో స్వస్తి వాచనం, మత్స్యంగ్రహణం ద్వారా అంకురార్పణ, పూజించిన జ లంతో ఆలయ తిరువీధులలో మంత్రోచ్చరణతో శుద్ధి, రక్షాబంధనం, పుట్టమన్ను తెచ్చి నవధాన్యాలను నాటి కైంకర్యాలను చేపట్టి ఉత్సవాలకు అంకురార్పణ క్రతు వును నిర్వహించారు. గోమాత పూజ, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు కను ్నలపండువ గా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## తూముల సురేష్‌రావు

పెన్‌పహాడ్,21మే,(ప్రభాతవార్త): భారత దేశాన్ని సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేస్తూ పరుగులు పెట్టించిన మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో తన ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన జీవితాన్ని పేదలకోసం అంకితం చేశారని కొనియాడారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు,మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు,నాయకులు మల్లెపల్లి కర్నాకర్, పిన్నని జనార్ధన్,పెద్దపోలు వెంకటేశ్వర్లు,



మేకలమదుసూదన్,దొంగరి వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల శాంసన్,పొనుగోటి నరేందర్,బిట్టు వీరయ్య, బిట్టు భాస్కర్,నవీన్,నాగేష్, మురళయ్య, జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# దారిని తవ్వారు చర్యలు తీసుకోండి

## -గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో..కాలనీవాసులు ఫిర్యాదు


మిర్యాలగూడ, మే 21 (ప్రభాతవార్త) మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ పరిధిలోని రాజీవ్ స్వగృహకల్ప కాలనీకి వెళ్లే రహదారిపై కొందరు వ్యక్తులుఅక్రమంగా జెసిబితో తవ్వి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందిపెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు స్థానిక గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితంప్రభుత్వం సేకరించిన స్థలంలో రాజీవ్ స్వగృహకల్పపథకం కింద నిర్మించారని, అదే ప్రాంతంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కూడా నిర్మించారన్నారు.అప్పుడు అక్కడ ఏర్పాటు చేసిన రహదారి నుండే మేము మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులు తమ పాత



యాజమానులమంటూ జెసిబితో రోడ్డును తవ్వడంతో మాకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయన్నారు. ఈ విషయమై తక్షణమే స్పందించి నిందితులపై చర్యలు తీసుకోవాలని కాలనీకి చెందిన అర్జున్, ధనలక్ష్మి, శ్రీధర్, జానీబేగం, ఫర్వీన్, కోటి, రామకృష్ణ, పరుశురాములు, శ్రీను, లక్ష్మణ్ తదితరుల కోరుతున్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

నూతనకల్,21మే,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓట్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్,బిఆర్ఎస్ నాయకులు గాదుదుల లింగరాజు,మహేశ్వరం మల్లిఖార్జున్, ఇరుగు సందీప్, మొగుళ్ల వెంకన్న,ధర్మారపు మధు,ఇరుగు అంజయ్య,చిర్ర మహేష్,కోడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన

## సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు

నూతనకల్,21మే,(ప్రభాతవార్త):




మండల కేంద్రంతోపాటు మద్దిరాల,ఆత్మకూరు (ఎస్) మండలాల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పిఎస్ నెంబర్ 435,436,445లను సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్,విఆర్ఏ జహంగీర్,పోలింగ్ కేంద్రాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

తుర్కపల్లి (ప్రభాతవార్త): తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గల వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈనెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, దేవాలయ పురోహితుడు రమాకాంత్ శర్మ తెలిపారు. మంగళవారం ఉదయం 5 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా గణపతి పూజ, స్వామివారికి పంచామృత అభిషేకాలు, బుధవారం ఉదయం ఏడు గంటలకు మహా సుదర్శన హోమం, వమా అభిషేకం, 23 తేదీన గురువారం మధ్యాహ్నం శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.



సూర్యాపేట వార్త

# అమరుడు జన్నుబాయి స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఆత్మకూర్,21మే,(ప్రభాతవార్త):



గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు ,పీడిత ప్రజల ఉద్యమ నేత కామ్రేడ్ జలగం జనార్ధన్ జన్నుబాయ్ స్ఫూర్తితో వివక్షలేని సమాజం కోసం పోరాడుదామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బుల్ల వెంకన్న పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటి సభ్యులు,పీడిత ప్రజల ఉద్యమ నాయకుడు జనార్ధన్ 3వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండలం కందగట్లలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వెంకన్న మాట్లాడుతూ సూర్యాపేట,తుంగతుర్తి ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా మార్కెట్ దోపిడీకి వ్యతిరేకంగా 14 ఏళ్లపాటు అజ్ఞాత జీవితం కొనసాగించిన ప్రజా ఉద్యమం నిర్మించిన జన్ను బాయి ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్ సంతు, రాజు, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

తుర్కపల్లి (ప్రభాతవార్త):




మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హాస్పిటల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు ఏలగల రాజయ్య, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, ధనావత్ మోహన్ బాబు నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్, దోనికెనా వెంకటేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరప్పుల ఐలయ్య, జిల్లా ఓబీసీ కార్యదర్శి పవన్ రాజ్, ఎస్టీ అధ్యక్షుడు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు, బీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరిలో స్థానిక ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించవలసిందిగా కోరారు. ప్రధాన మంత్రి మోడీ పాలనలో దేశం ఏ విధంగా ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అభివృద్ధి దిశగా వెళ్తుందో అదేవిధంగా మన రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని శాసన మండలికి పంపాలని కోరుతూ మంగళవారం పట్టభద్ర ఓటర్లను కలిశారు. ఈ యొక్క కార్యక్రమంలో



గొలనకొండ బాలరాజు, ఎండీ.మహమూద్, ముచ్చాల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 సాయంత్రం నుంచి 27 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేత

భువనగిరి ప్రభాతవార్త:



ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 27వ తేదీన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ పురస్కరించుకొని 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ చేయబడతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను బంద్ చేయడం జరుగుతుందని, దీనిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968, సెక్షన్ 20(1) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ సన్నాహక సమావేశం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ సన్నాహక సమావేశం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తండ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నరని, అదే స్ఫూర్తితో భారతీయ జనతా పాఈర్ట కార్యకర్తలు అంతా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని, అలాంటి నాయకుడిని ప్రశ్నించే గొంతును శాసన మండలికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమల రెడ్డి, జిల్లా బైరపాక స్వామి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల



పాండురంగారెడ్డి, అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు యేల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు, ఉపాధ్యక్షులుల మల్గ అశోక్, దాసం నాగరాజు, మండల కోశాధికారి బల్ద నరసింహులు, బండి కిషన్, కేసగాళ్ల మహేందర్, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బోడ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవేలబుల్ చేరుటకు దరఖాస్తులు ఆహ్వానం

భువనగిరి ప్రభాతవార్త:

గిరిజన బాల, బాలికలకు బెస్ట్ ఆవేలబుల్ పాఠశాల నందు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ ఆవేలబుల్ స్కూల్‌లో ప్రవేశించుటకు గాను 10 సీట్లు ప్రభుత్వము కేటాయించడం జరిగిందని, అందులో 3వ తరగతిలో బాల, బాలికలకు 5 సీట్లు, 5వ తరగతిలో బాల, బాలికలకు 3 సీట్లు, 8వ తరగతిలో బాల, బాలికలకు 2 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. దరఖాస్తు ఫారములు ఉచితంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరిలో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను 2024 జూన్ 6 సాయంత్రంలోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరని కలెక్టర్ కోరారు. దరఖాస్తుతో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల, ఆదాయ ధృవీకరణ పత్రము, వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000 పట్టణ ప్రాంతాల వారు రూ.2లక్షలకు మించి ఉండరాదని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్, 2 లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గేజిటెడ్ అధికారి సంతకముతో జత చేయాలన్నారు. ఆసక్తి గల గిరిజన బాలుర, బాలికలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేడు ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు భువనగిరి టౌన్‌లోని సింగన్నగూడెం, నల్గొండ బైపాస్ రోడ్డు, తొక్కాపూర్ రోడ్డు, టీచర్స్ కాలనీ, సిగ్ధ వెంచర్‌లలోని 11 కేవీ సింగన్న గూడెం ఫీడర్ మైంటెనెన్స్ కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు మన్నించి సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

## ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగదారి వెంకటమ్మ ఆనారోగ్యంతో మృతి చెందగా ఏజెఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేలను మంగళవారం ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులు అందించారు.

## ఎల్ఓసీ చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బోళ్ల శేఖర్ ఆనారోగ్యానికి గురియై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరి అయిన 2.50 లక్షల చెక్కును మంగళవారం శేఖర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సిరెడ్డి, ఆమల స్వామి, అంజయ్య, సత్యనారాయణ, కనక చారి, బండారి మహిపాల్ రెడ్డి, కసరబోయిన లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త



# జంపాల సుజాతకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బాదురుపేటకు చెందిన మాజీ సర్పంచ్ జంపాల దశరధ సతీమణి జంపాల సుజాత అకాల మరణం విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవరాం దశరధను పరామర్శించి సుజాతకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులోనే జంపాల సుజాత దేవుడి దగ్గరికి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. తాను మృతి చెందినప్పటికీ అవయవ దానం ద్వారా మరో ఆరుగురికి పునర్జన్మనిచ్చిందన్నారు. దశరధ కుటుంబ సమాజం పట్ల అంకితభావం ఉన్నందువల్ల అవయవాల దానం చేయడం సుధా సుజాత మరణించి కూడా మరో ఆరుగురు వ్యక్తుల్లో బ్రతికి ఉందని అన్నారు. ఇలాంటి మంచి పనులు చేసే వారి పట్ల భగవంతుడు భూమ్మీద కాకున్నా స్వర్గంలోనైనా వారికి చోటు లభించే విధంగా చేయాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. బీర్ల ఐలయ్యతో పాటు ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఏజాజ్, సీనియర్ జర్నలిస్టు మొరిగాడి మహేష్, ఎగ్గిడి శ్రీశైలం, వల్లపు ఉప్పలయ్య, బాదురుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సందుల సురేష్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎండి.బాబా, వట్టిపల్లి సిద్దిరాజు, సిద్ధులు, పర్శి నరేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ ఫ్లోర్ లీడర్ కొంత మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, సిరబోయిన మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాధ రాజు, భూమండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

### - రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మే 21 (ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లోగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని మంగళవారం కాం గ్రెస్ పా ర్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి రాజీవ్ గాంధీ అమ ర్ రహే..అమర్ రహే అంటూ నినదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అనేక గొప్ప సంస్కరణలు, సైన్స్ అండ్ టెక్నాల జీ కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్పేస్ అండ్ రీసెర్చ్ రంగాల అభివృద్ధికి కృషి చేసి ఆధునిక భారతావనికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు రాజీ వ్‌గాంధీ అన్నారు. అణగారిన వర్గాలలో జీవితాలలో వెలుగులు నింపి చివరి క్షణం వరకు భారతదేశ అభివృద్ధి కోసం పరితపించిన మహనేత రాజీవ్ గాంధీ అని తె లిపారు. దేశానికి చేసిన రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబంలో రాజీవ్ గాంధీ ఒకరన్నారు. ఆ యన



ఆశయ సాధన కోసం ప్రతి ఒక రు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పిసిసి సభ్యులు సాముల శివారెడ్డి, గెల్లి రవి, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, కోలపుడి యోహాన్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ ్యక్షులు షేక్ సైదా, వల్లభుదాసు కృష్ణ, లచ్చుమల్ల నాగేశ్వరరావు, ఇట్టిమల్ల బెంజిమన్, ముశం సత్యనారాయణ, చిప్పిడి సావిత్రి, కౌన్సిలర్లుతేజావత్ రాజా, జక్కుల శంభయ ్య, నాయకులు ఎల్ల విజయ్, కారింగుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, దాసరి పున్నయ్య, చలికంటి జానయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, సైదులు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రాంరెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, మహిపాల్, సలీం, రాము తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మే 21 (ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా సింధూరంతో, అనేక రకాల పుష్పములతో అలంకరణ, హనుమా చాలీసా పారాయ ణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ మే 21 (ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వా రికి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, బత్తిని లలిత, శ్రావ్య, అక్షర, లోకేష్, యశ ్వంత్, ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి టి.వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారా చార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ ్యలో భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.



## గిరిజన బాలుర సంక్షేమ కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ

మేళ్లచెరువు మే 21 (ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల గిరిజన బాలుర సంక్షేమ కళాశాలలో ఇంటర్ ప్రథమ ఎంపిసి, బైపిసి గ్రూప్‌లలో ప్రవేశం కోసం ఈనెల 23వ తేదీన స్పాట్‌అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నామని, కళాశాల ప్రిన్సిపల్ పి.మురళి మంగళవారం తెలిపారు. 2024లో 10వ తరగతి పాసైన విదా ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లు, 2 జిరాక్స్ కాపీలు, 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

నేరేడుచర్ల మే 21 (ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మచ్చ శ్రీనివాస్, మున్సిపాల్టీ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ బాషా, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి, కాంగ్రెస్ పార్ట ీ నాయకులు చింతమల్ల సైదులు, ఆకారం వెంకటేశ్వర్లు, పాండునాయక్, గజ్జల కోటేశ్వరరావు, కొణతం రాంరెడ్డి, సంకలమద్ది లీలా మనీషారెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, సైదానాయక్, జగన్నాథాచారి, మారయ్యగౌడ్, బారీ సోమయ్య, సిద్ధపంగ రామకృష్ణ, ఇసాక్, పొన్నం సుఖేందర్‌గౌడ్, వెంకట రాంరెడ్డి, సుంకర నాగరాజు, జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నారాయణరెడ్డికి విప్లవ జోహార్లు అర్పించిన సిపిఎం నేతలు

నేరేడుచర్ల మే 21 (ప్రభాతవార్త




సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకులు, నేరేడుచర్ల మండల మార్క్సిస్ట్ యోధుడు కామ్రేడ్ నారాయణరెడ్డి 11వ వర్ధంతిని మంగళవారం స్థానిక అరిబండి లక్ష్మీనారాయణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీపిఎం పార్టీ నాయకులు నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు, ఎల్గ సైదులు, జొన్న లగడ్డ వెంకన్న, గుర్రం యేసు, సట్టు శ్రీను, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్ సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం

నేరేడుచర్ల మే 21 (ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఇటీవల మరణించిన బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్ వంగ సైదులు కుటుంబానికి రాజీవ్‌గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, రూ.10 వేల ఆర్థిక సహాయంను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ హస్సేన్ మాట్లాడుతూ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్లకు ఏదైనా ప్రమాదం జరిగితే లేబర్ ఇన్సూరెన్స్ కార్డు, సభ్యత్వం ఉన్న వారికి వెంటనే యూనియన్ స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యక్షులు జానయ్య, కోశాధికారి మల్లయ్య, రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ జున్ను వర్ధంతి

నేరేడుచర్ల మే 21 (ప్రభాతవార్త

నేరేడుచర్లలో మంగళవారం కామ్రేడ్ జున్ను 3వ వర్ధంతిని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జున్ను చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ హుజూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ వాస పల్ల య్య, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పివోడబ్ల్యు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీపావని, సుమలత, రంగయ ్య, రజక్, మాలంబి, పాతిమ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నూతనకల్,21మే,(ప్రభాతవార్త:

ఆధునిక భారత నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్, జిల్లా నాయకులు మెంచు చక్రయ్య,దరిపెల్లి వీరన్న, మరాటి రామస్వామి,రాచకొండ ఆయోధ్య,బంటు క్రాంతి, జటంగి గణేష్ యాదవ్,ఇరుగు కిరణ్, వెంకన్న, బంటు బద్రి,యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లుట్ల మహేష్, మట్టి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాలయాల పరిశీలన

నేరేడుచర్ల మే 21 (ప్రభాతవార్త

నేరేడుచర్లలో మంగళవారం అధికారులు ప్రైవేట్ విద్యాలయాలను పరిశీలించారు. నేరేడుచర్ల మండల అధికారి వెంకట రమణ, ఎంపిడివో శ్యాంసుందర్‌రెడ్డి,మండల విద్యాధికారి చత్రునాయక్‌లు స్థానిక ప్రగతి విదా ్యలయం, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను తనిఖీ చేసి ఫీజుల వివరాలు, పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**తిరుమలగిరి, మే 21, (ప్రభాతవార్త) :**

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతి చిన్న వయసులో ప్రధానమంత్రి అయిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. భవిష్యత్తులో టెక్నాలజీ అవసరమని ముందే గ్రహించి టెలిఫోన్ ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదృష్టి గల వ్యక్తి అని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా కొనసాగిన కాలంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి కందుకూరు లక్ష్మయ్య వంగాల దానయ్య దాచే పల్లి వెంకన్న మండల సేవాదళ్ అధ్యక్షులు దండుగుల యాదగిరి కోపరేటివ్ డైరెక్టరన కిష్టు నాయక్ పానుగంటి గణేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ నాగరాజు దుపాటి అశోక్ బానోత్ భాస్కర్ మున్సిపల్ కౌన్సిలర్లు గిలకత్తుల ప్రియాలత రామ్‌గౌడ్ కుదురుపాక శ్రీలత పత్తేపురం సరిత కన్నెబోయిన రేణుక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల సుధాకరన గడ్డి దిలీపన బోల్ల వంశీ మాసంపల్లి మోహన్ యువజన కాంగ్రెస్ నాయకులు ఎల్సోజు నవీన్ నాగేంద్ర చారి కంబాల రాకేష్ కొల్లోజు కళ్యాణన మహమ్మద్ రఫీ రషీద్ తరుణ్‌బేతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి మద్దతు ధర ఇవ్వాలి

**మోత్కూర్,(ప్రభాతవార్త):**

రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి మద్దతు ధర ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబు రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మద్దతు ధర ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా వక్రమార్గంగా సన్న రకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామనడం హాస్యాస్పదం అని వారు విమర్శించారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో నమ్మిన రైతులను నట్టేట కాంగ్రెస్ ముంచిందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు కొండా సోమల్లు, పానుగుల విష్ణు, గజ్జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్**

**తుంగతుర్తి, మే 21 (ప్రభాతవార్త):**



పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆరాచకాలను ఎప్పటికప్పుడూ ప్రజలు ముందు ఉంచడమే కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని అన్నారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయానికై మండలంలోని ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు నియోజకవర్గ పట్టభ ద్రులకు ఎంత అవసరమో తెలియపర్చాలని సూచించారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టభద్రుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు అంతా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ శ్రేణులు నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

**మోత్కూర్,(ప్రభాతవార్త):**



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మోత్కూర్ మెయిన్ రోడ్డు వెంబడి పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్లకు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశలోనే అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తిని నిరుద్యోగుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి సమస్యలను పరిష్కరించే నాయకుడిగా ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపాలిటీ ఇన్చార్జి గుజ్జ సోమ నరసయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, జక్క మోహన్ రెడ్డి, సజ్జన మనోహర్, పసునూరి యాదగిరి, మామిడాల యాకేష్, ముత్తినేని తిరుమలేష్, రేగుంటి శ్రీనివాస్, తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని విస్తృతప్రచారం

**మోత్కూర్,(ప్రభాతవార్త):**



కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు, అధ్యక్షులు మంగళవారం మోత్కూర్ పట్టణంలోని ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మూడు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వడం జరిగిందని, మల్లన్నకు మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, సుంకర అనిల్, జిల్లా యువజన కార్యదర్శి మందుల సురేష్, కూరేళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**మోత్కూర్,(ప్రభాతవార్త):**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకట్, మందుల సురేష్, మండల యూత్ మాజీ అధ్యక్షులు మెంట నరేషన, మండల యూత్ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్ రెడ్డిని గెలిపించాలి

**అడ్డగూడూరు (ప్రభాతవార్త):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రశ్నించే గొంతుకు ఏనుగుల రాకేశ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు పాశం విష్ణువర్ధన్ రావు, గూడెపు పరమేష్, బాలెంల అరవింద్, అవినాష్, గూడెపు నరేష్, పొన్నాల నవీన్, బైరెడ్డి రామిరెడ్డి, గజ్జెలి రవి, అయోధ్య, మల్లయ్య, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఒకసారి మోసపోయారు.. మరోసారి మోసపోవద్దు







- సిఎం రేవంత్ మోసపూరిత వాగ్దానాలే కానీ అమలు లేదు
- తీన్మార్ మల్లన్న కాదు, బ్లాక్ మెయిల్‌లో పెద్దన్న
- గోల్డ్ మెడలిస్ట్ రాకేష్‌రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలకు పరిష్కారం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 21 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికలలో మోసపోయి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి బాధపడుతున్న తెలంగాణ యువత పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆపార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోయి గోసపడొద్దని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేని ఆరు అబద్దాలుగా మారాయని విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీ మా ప్రభుత్వం ఇస్తే ఎని ్నకల ప్రచారాలలో ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డ మరో రూ.లక్ష రుణం బ్యాంకుల నుంచి తీసుకోవాలని చెప్పి రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించి 6నెలలు దాటినా అమలు ఊసు ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. రైతుబంధు, వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు మేమిస్తే నేడు కాం గ్రెస్ ప్రభుత్వం పంటల కోతల తర్వాత ఇస్తున్న విషయం గమనించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఒక్క ఉచిత మహిళల బస్ ప్రయాణం తప ్ప మిగతాపథకాలేవీ అమలు కావడం లేదని విమర్శించారు. రూ.2,500 ల మహాలక్ష్మి పథకం, విద్యార్ధినిలకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్లి ఇచ్చే తులం బంగారం వచ్చాయా అని ప్రశ్నించగా రాలేదని సభకు వచ్చిన వారు బదులిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో 24 గంటలు కరెంట్ చూసిన మీరు కరెంట్‌కోతలు పెడుతున్న విషయం గమనించాలని కోరారు. ముఖ్యంగా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, 50వేల మెగా డీఎస్సీ ఎటుపోయాయో పట్టభద్రుల ఓటు అడగడానికి వచ్చే మంత్రులను, నాయకులను ప్రశ్నించాలని కోరారు. 30వేల ఉద్యోగాలు నోటిఫికేషన్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే వారికి ఎంపిక పత్రాలు ఇచ్చి సంకలు గుద్దుకుంటున్న కాంగ్రెస్ మం త్రులను చూస్తే జాలేస్తుందన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫీజు రూ.200లను రూ.2 వేలకు పెంచి నిరుద్యోగులను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి యువ విద్యావంతుడు, రైతు బిడ్డ, గోల్డ్ మెడలిస్ట్ ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించి మీ ప్రతినిధిగా ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. విద్యావంతుడు కావాలా.. బ్రోకర్, మోసగాడు, దొంగ జర్నలిస్ట్ కావాలా నిర్ణయించుకోవాలని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రాకేష్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రజల, విద్యార్ధుల సమస్యలు తెలిసిన వాడని అతడిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడన్నారు.మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ సభకు ఎంతో ఉత్సాహంగా వచ్చిన హుజూర్‌నగర్ నియోజకవర్గ పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలను చూస్తుంటే తెలంగాణ ఉద్యమస్పూర్తి కనపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కలిసిన నిరుద్యోగుల, యువకుల చేతులు మరోసారి కలిపి నిగ్గదీసి ప్రశి ్నంచేగొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాలనా ్నరు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వరి ్కంగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఒక మంచి విద్యావంతుడిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టారని అన్నారు. రైతులకు బోనస్ పేరిట హామీ ఇచ్చి బోగస్ చేసిన కాంగ్రెస్‌ను నమ్మవద్దన్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి గులాబి అభ్యర్థులే గెలిచారని దానిని మరోసారి ఈ ఎన్నికలలో రుజువు చేయాలని అన్నారు. మూడు పార్టీల అభ్యర్థులలో బిఆర్ఎస్ అభ్యరి ్ధ ఉత్తముడు, ఉన్నత విద్యావంతుడు, విద్యార్థులసమస్యలపై అవగాహన ఉన్నవాడని రాకేష్‌రెడ్డి గెలిస్తే వారి హక్కులకై ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేలా కృషి చేస్తారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మీరు ఓటిచ్చి గెలిపిస్తే మీ గొంతుకనై పోరాడుతానని అధికారం కోసం ఓటు అడగడం లేదు, నిరుదో ్యగుల హక్కుల పోరాటానికి ఓటు అడుతున్నామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ జాడ లేకుండా పోయిం దని అన్నారు. నిరుద్యోగులకు నష్టం కలిగించే జివో.నెం.46 రద్దు కావాలంటే తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, నోముల భగత్, పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్‌గౌడ్, కడియం వెంకటరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, చెన్నబోయిన సైదులు, జగన్‌నాయక్, చెవుల కవిత, దొడ్డా నర్సింహారావు, చంద్రమౌళి, వేములూరి రంగాచారి, అబ్దుల్ నబీ, కృష్ణానాయక్, ములకలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ ఆశయాల సాధనకు కృషి చేయాలి - న్యూడెమక్రసీ

*గరిడేపల్లి, మే 21 ప్రభాతవార్త*

కష్టజీవుల కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శ కమ్యునిస్టు నాయకులు స్వర్గీయ జలగం జనార్ధన్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సిపిఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ రాష్ట్ర కమిటి సభ్యులు స్వర్గీయ జలగం జనార్ధన్ మూడవ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కష్టాల బాటలో కష్టజీవులకు అండగా నిలిచిన ఆదర్శ విప్లవ కమ్యునిస్టు నాయకులు జనార్ధన్ మరణం కార్మిక,రైతాంగ, ప్రజా ఉద్యమాలకి తీరని లోటని తెలిపారు. ప్రజా విప్లవ ఉద్యమంలో అనేక ఆటుపోట్లను నిర్బంధాలను అక్రమ అరెస్టులను తట్టుకుని తాను నమ్మిన సిద్ధాంతకోసం పాటుపడిన వ్యక్తి జనార్ధన్‌కు బలమైన ప్రతిఘటన పోరాటాలు నిర్మించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళని తెలిపారు. విప్లవమే జీవితంగా ప్రజలే ఆస్తిగా పేద ప్రజల సమస్యల పరిష్కారంకోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవ ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం పాలకులు దేశ,రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను అధికార దాహంతో తాకట్టు పెడుతున్నారన్నారు. దేశంలో మోడి, కాంగ్రెస్ ప్రభుత్వాలు



కార్పోరేట్‌కు కొమ్ముకాస్తు రాయితీలు అందిస్తు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. మొదట స్వర్గీయ జనార్ధన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, నాయకులు మాశెట్టి అంజయ్య, పెద్ద సాంబయ్య, చింతమల్ల అంజయ్య, సైదులు, అరుణోదయ జిల్లా నాయకులు గండు నగేష్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కామళ్ల శ్రీను, కామళ్ల నవీన్, జిలకర ముత్తయ్య, పోటు మంగమ్మ, పోటు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గేదె మృతి

*మునగాల ప్రభాతవార్త:*



విద్యుత్ ఘాతానికి గేద మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే పశుగ్రాసానికి వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న 11 కేవి విద్యుత్ తీగలు నేలకొరిగి ఉండటంతో గేదెకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పెన్పహాడ్ మండలం భక్తాలపురం చెందిన బుస నాగలక్ష్మికి చెందిన గేదె మృతి చెందినట్లు బాధితురాలు తెలిపారు. గేదె 70 వేలు విలువ చేస్తుందని బాధితురాలు వాపోయారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలించిన ఆర్డీవో

*అనంతగిరి ప్రభాతవార్త:*




ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 466, 467 పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. పోలింగ్ కేంద్రల ఏర్పాట్ల పట్ల ఆర్డీఓ సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. తహసిల్దార్ రవికుమార్ జానకిరామిరెడ్డి బిఎల్వోలు ఉన్నారు.

## రమావత్ కనిలాలుకు నివాళులర్పించిన కెటిఆర్

**దేవరకొండ, మే 21, ప్రభాతవార్త:** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి మాజీ సర్పంచ్ రమావత్ కనిలాల్ చిత్రపటానికి పూలమాల వేసి కెటిఆర్ నివాళులర్పించారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన నివాసానికి వెళ్లి రవీంద్రకుమార్‌ను ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కెటిఆర్ వెంట మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గువ్వల బాలరాజ్, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, కంచర్ల కృష్ణారెడ్డి, జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.



# పత్తి విత్తనాల విక్రయాలపై స్పందించిన కలెక్టర్



- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు
- చింతపల్లి మండలంలో విత్తన దుకాణాలలో విస్తృత తనిఖీలు
- అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్న ఏడిఏ శ్రీలక్ష్మి

**చింతపల్లి, 21మే, ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలో పలు విత్తన దుకాణాలలో పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని వార్త దినపత్రికలో మంగళవారం ప్రచురించిన " ప్రారంభమైన పత్తి విత్తనాల పరేషాన్" అనే కథనానికి జిల్లా కలెక్టర్ హరిచందన స్పందించారు. తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ ఆదేశాల మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి, చింతపల్లి మండల వ్యవసాయ అధికారిణి శ్రావణి కుమారి తమ సిబ్బందితో చింతపల్లి మండలంలో గల చింతవల్లి, కుర్మేడు, వింజమూరు, గోడకొండ్లలో గత విత్తన డీలర్ల షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి విత్తన స్టాక్ వివరాలు వాటి ఇన్వాయిస్‌లు, అమ్మకం వివరాలు, వాటి బిల్ పుస్తకాలను క్షుణ్ణంగా తనిఖి చేశారు. అయినప్పటికీ దేవరకొండ డివిజన్‌లో గల అన్ని విత్తన డీలర్లకు తమ షాప్ వద్ద పత్తి ప్యాకెట్‌ఎమ్మార్పి ధర 864 మరియు ఎక్కువ ధరలకు విక్రయిస్తే స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఫోన్ నెంబర్7288894181కు కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలియజేసే ఫ్లెక్సీని ఏర్పాటు చేయాల్సిందిగా డీలర్లకు తెలియజేశామన్నారు. ఈ సీజన్‌లో వ్యవసాయ శాఖ విత్తన విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విత్తన చట్టం -1966 ,ఎస్‌సివో-1983 చట్టాలను ఉల్లంఘిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విత్తనాలను అధికృత డీలర్ల వద్ద ఎమ్మార్పి ధరలకు మించకుండా తగిన రసీదు పొంది కొనుగోలు చేయాలని సూచించారు. పత్తి విత్తనాలు అన్ని కంపెనీలు దృవీకరించబడినవే కనుక రైతులు ఏదో ఒక కంపెనీ విత్తనాలు, ప్రత్యేకంగా ఒకే రకం విత్తనాలు కావాలని పట్టుబట్టకుండా అందుబాటులో ఉన్న పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.



వార్త కథనానికి స్పందన

# పరీక్షల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే

**భువనగిరి ప్రభాతవార్త:** ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్సు హాలులో ఆయన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ అధికారులతో సమావేశమై పరీక్షల ఏర్పాట్లను సమీక్షిస్తూ జిల్లాలో ఈనెల 24 నుండి 3వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, తిరిగి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, తిరిగి మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, ఇంటర్ ప్రథమ సంవత్సరం 3682 మంది, ఇంటర్ రెండవ సంవత్సరం 2297 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని, పరీక్షల నిర్వహణకు సెంటర్‌కు ఒకరు చొప్పున 16 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 16 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ నియమించడం జరిగిందని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఫస్ట్ ఎయిడ్ మందులు, ఎమర్జెన్సీ మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్‌తో సిద్ధంగా ఉండాలని, మారుమూల ప్రాంతాల నుండి



వచ్చే విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో తీసుకువచ్చి, పరీక్ష అనంతరం వారిని తిరిగి తీసుకువెళ్లేలా బస్సులను ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ పరీక్ష జవాబు పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం తరలించాలని సూచించారు. ఇంటర్ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, ఎసిపి రవి కిరణ్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, పరీక్ష కోఆర్డినేటరు ఆరుంధతి, పోస్టుమాస్టర్ పి.బాలనరేష్, వైద్య శాఖ నుండి డాక్టర్ వంశీకృష్ణ, విద్యా శాఖ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె.కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఎడిఎ సత్యప్రకాష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కే.పార్ధ సింహ రెడ్డి, ఆర్టీసీ డిప్యూటీ సూపరింటెండెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూములను పరిరక్షించాలి

### పరిహార భూముల ప్రతిపాదనపై సమీక్ష
### కలెక్టర్ వెంకట్రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** పరిహార అటవీ భూముల నోటిఫికేషనన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపేందుకు జిల్లా అటవీ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నివేదికలు పంపాలని కలెక్టరన తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో కలెక్టరన మాట్లాడుతూ వివిధ పరిశ్రమలకు కేటాయించిన అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా అటవీ శాఖకు జిల్లాలోని నడిగూడెం చింతలపాలెం మండలాలలో కేటాయించిన భూములను నోటిఫికేషన్ కొరకు ప్రతిపాదనలను కలెక్టర్ సమీక్షి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఉనన అడవులను సంరక్షించాలని ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ ఆర్డిఓ కోదాడ



సూర్య నారాయణ, హుజూర్‌నగర్ శ్రీనివాస్ ఎఫ్ఆర్ఓ కోదాడ లక్ష్మీపతిరావు, నడిగూడెం తహశీల్దార్ హేమమాలిని చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల రాకతో ఆగిన అక్రమ మట్టి దందా

వార్త కథనానికి స్పందన



**పెన్‌పహాడ్, 21మే, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువులో నిర్వహిస్తున్న అక్రమ మట్టి దందాపై వార్త దినపత్రికలో మంగళవారం ప్రచురించబడిన "చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు" కథనానికి స్పందించిన సంబందిత ఇరిగేషన్ అధికారులు మట్టి తవ్వకాలను పరిశీలించారు. బడా వ్యాపారుల వెంచర్లకు చెరువులో మట్టిని తరలించవద్దని, మట్టి తవ్వకాలు చేపట్టినప్పుడు ఇరిగేషన్, రెవెన్యూ ,మైనింగ్, పంచాయతీ శాఖల అనుమతి తీసుకొని మాత్రమే రైతుల పొలాలకు మట్టిని ఉపయోగించుకోవాలి తప్ప ఇతర అవసరాలకు మట్టిని తరలించడానికి అనుమతి లేదని సూచించడంతోపాటు వెంటనే నిలిపివేయాలని ఐబి ఏఈ లింగయ్య ఇచ్చిన ఆదేశాల మేరకు సూపర్వైజర్ రాములు నాయక్ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని తెలిపారు దీంతో అక్రమ తవ్వకాలను నిలిపివేశారు. అయితే లింగాల ఊర చెరువులో మట్టి తవ్వకంపై రైతుల పొలాలకు మాత్రమే మట్టిని వాడుతున్నందున అక్కడ రైతులకు ఇరిగేషన్ శాఖ నుండి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.




# ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** వేగంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే ఆదేశించారు. మంగళవారం ఆయన బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రిజిష్టర్లను, లారీల రవాణ వివరాలను పరిశీలించారు. ధాన్యం త్వరగా లారీలకు ఎత్తి మిల్లులలో త్వరగా ఆన్ లోడ్ చేయాలని, కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అన్నారు. ఆయన వెంట బొమ్మలరామారం తహసిల్దార్ శ్రీనివాస్, సెంటర్ నిర్వాహకులు బాబు అన్నారు.



## యువకులకు క్రికెట్ కిట్టును పంపిణీ చేసిన బాలు యాదవ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన యువకులకు తుర్కపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు ఆడటం వలన మానసిక ప్రశాంతత, శారీరక ఎదుగుదలకు, దేహదారున్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, జిట్ట రాజు, రమేష్, ప్రవీణ్, రాజు, మహేష్, రఘు, వీరన్న, వినోద్, దుర్గా, కిరణ్, సాయి కుమార్, అజయ్, తరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, డిసిసి ఉపాధ్యక్షుడు ఎన్నికల రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ ఐలయ్య, బీసీ సెల్ కార్యదర్శి నరసింహులు, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, మోహన్ బాబు నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం సన్నాహక సమావేశం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన జరిగిన సన్నాక సమావేశంలో ముఖ్య అతిధిగా ఇంచార్జ్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం పని విభజన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, పబ్బోజు శ్రీధర్, బూరుగు శేఖర్ రెడ్డి, సాధన బోయిన శంకర్, బండి సిద్ధులు, మెండు భగవాన్ రెడ్డి, రాజ్యం నగేష్, చల్మల లక్ష్మణ్, రంగ నరేష్, నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవిరాంచంద్రం కుటుంబానికి జెల్ల పరమేష్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దేవి రామచంద్రం మరణించగా మంగళవారం ఆ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.6వేల సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కర్ణాకర్, ప్రసాద్ గణేష్, నాగరాజు, కమలాకర్, నగేష్, భాస్కర్, దేవి నర్సింహులు, బాలు, జెల్ల బాలా నర్సయ్య, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు. సేవల పట్ల గ్రామస్తులు జెల్ల పరమేష్ యువసేనను ప్రత్యేకంగా అభినందించారు.

## మృతుని కుటుంబానికి కురుమ సంఘం సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బైకని బీరప్ప మరణించగా కుటుంబానికి మంగళవారం చల్లూరు గ్రామం కురుమ సంఘం తరపున రూ.5వేలు అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పట్టణ కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గొల్లపల్లి సత్తయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ మంగళవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ తదితరులు పాల్గొన్నారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వనం వెంకట నర్సు కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మిత్రులు ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం, బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ ఆశయ సాధన కోసం ప్రనతి ఒక్కరూ పని చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఘన నివాళులర్పించి మౌనం పాటించారు. ప్రధానిగా ఉన్న సమయంలో 71-72 పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేశారన్నారు. ముఖ్యంగా ఐటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రియల్ సాధించడంలో ముందున్నారన్నారు. యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్, నాయకులు నమిల కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఐరేణి నవీన్ కుమార్, గౌర బక్కయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ రామ్ రెడ్డి, నర్సెట్టి కనకయ్య, సిద్ధులు, మేడిశెట్టి సురేష్, రంగల్ల శీను, బొద్దుల స్వామి, కమలాకర్ రెడ్డి, హరీష్, పి.భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోల్ చీట్టిల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ చిట్టిల పంపిణీ కార్యక్రమం రాజాపేటలో మంగళవారం చేపట్టారు. అంగన్వాడీ టీచర్లు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పట్టభద్రుల ఓటర్లకు ఇంటింటికి వెళ్లి పోల్ చిట్టిల పంపిణీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

:

కొండమల్లేపల్లి, మే 21 ప్రభాతవార్త:



వరంగల్ - ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష కొండమల్లేపల్లి పట్టణంలో పట్టభద్రులను కలిసి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు గొడుగు సాంబశివగౌడ్, మాజీ పార్లమెంటు కన్వీనర్ నక్క వెంకటేష్, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంగిడి మల్లేష్, ఉపాధ్యాక్షులు కుంభం గిరి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్, సోషల్ మీడియా కో కన్వీనర్ నెల్లికంటి గోపి, మాజీ గిరిజన మోర్చా ఉపాధ్యాక్షులు అంజి నాయక్, వెంకీ, అంజినాయక్, గణేష్, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి



*కొండమల్లేపల్లి, మే 21 ప్రభాతవార్త:*

భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, సైన్స్ అండ్ టెకా ్నలజీని అభివృద్ధిపర్చిన మహనీయులు భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నత వ్యక్తి తన చివరి ఊపిరి వరకు దేశం కోసం శ్రమించిన ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు నవభారత నిర్మాత నవ యువతకు స్ఫూర్తి ప్రధాత ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన మార్గదర్శకుడు భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సలహాదారు పసునూరు యుగేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, ఎంపీటీసీలు రాజు రాని, జగన్ నాయక్, సుమలత భాస్కర్, వస్కుల కాశయ్య, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాడ్గుల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,ముడావత్ మంగ్యా నాయక్, పెద్దిశెట్టి సుధాకర్,కోట్ల జగదీష్, బొడ్డుపల్లి శంకర్, యేకుల సురేష్, కర్నెకంటి కిరణ్, వసు ్కలు బక్కులు, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీనివాస్, ముహమ్మద్ పయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి తిరు కళ్యాణోత్సవాలకు పటిష్టమైన బందోబస్త్



*మఠంపల్లి మే 21 పభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సి ంహాస్వామి తిరు కళ్యాణ మహోత్స వాల సందర్భంగా ఆలయ పరిసరాలలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. మంగళవారం మట్టపల్లి దేవాలయంలో వాహనాల పార్కింగ్ స్థలం, కళ్యాణ మండపం, క్యూ లైను ్లు, విఐపిల పార్కింగ్‌స్థలం, బస్సు లు, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై అధికారులు, పోలీసులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బుధవారం అర్ధరాత్రి జరిగే స్వామివారి తిరు కళా ్యణ మహోత్స వాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో కళ్యాణం జరిగేలా భక్తులందరు స్వామివారి కళా ్యణాని ్న వీక్షించేందుకు తగు ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ విషయంలో వాహనదారులకు అవగాహన కల్పించి పార్కింగ్‌కు నిర్ధేశించిన స్థ లంలోనే వాహనాలు నిలుపుదల చేసేలా ఆలయ పరిసరాలకు వాహనాలు రాకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట తహసిల్దార్ మంగ రాథోడ్, మఠంపల్లి ఎస్ఐ ఎం.రామాంజనేయులు, ఆల య అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట ్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ ఈవో సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మట్టపల్లి లక్ష్మినర్సిహుని తిరు కళ్యాణోత్సవాలు



*మఠంపల్లి మే 21 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సి ంహాస్వామి తిరుకళ్యాణ మహోత్స వాల సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఇట్టి ఉత్స వాల్లో భాగంగా బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవాచార్యులువారి శిష్యబృందంచే శాస్రోక్తంగా రాత్రి 7గం.లకు విశ్వక్సే న పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం,రక్షాబంధనం, అఖండ దీపారాధన, మృత్యుంగ్రహణం, అంకురారోహణం, ధ్వజారోహణం, నవకుంభారోహణం, అగ్ని ప్రతిష్ ్టపన పూజా కార్యక్రమాలు శాస్రోక్తంగా నిర్వహించారు. బధవారం అర్ధరాత్రి స్వామివారి తిరు కళ్యాణ మహోత్స వ ం సందర్భంగా మంగళవారం సాయంత్రానికే రాష్టంలోని వివిధ ప్రాంతాల నుండిపెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. నృసింహస్వామి మాలాధారణ భక్తులు ఇరుముడులతో వందల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ పాలక మండలి వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అని ్న ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండువగా అలంకరించారు. ఈ కార్య క్రమాలలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్ట పల్లిరావు, విజయ్ కు మార్, ఆలయ ఈవో సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా యాదగిరీషుని జయంతోత్సవాలు



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి జయంతి ఉత్స వాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీనృసింహా జయంతి మహోత్స వాలలో భాగంగా ఉదయం నిత్యహవనం, మూలమంత్ర జపం, లక్ష్మిసూక్త, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, అభిషేకాలు, నవకలశస్నపనం, శ్రీస్వామి వారి అమ్మవార్లకు లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని కాళీయమర్ధన శ్రీకృష్ణాలంకారం గావించి ఆలయ ప్రధానర్చకులు, ఉపప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు, పారాయశీకులు అత్యంత వైభవంగా ఆలయ మాఢవీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు స్వామి వారిని దర్శించి పునీతులయ్యారు. అదేవిధంగా సాయ ంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్య హవనములు, సావ ూహిక పారాయణం, నృసిం హోమూల మంత్రహవనం నిర్వహ ించారు. స్వామి వారిని శ్రీరామునిగా అలంకరించి హనుమంత వాహనంపై తిరుమాఢ వీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దూదిపాల శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, మే 21 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దూదిపాల శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభకాంక్షలు పత్రిక విలేకర్లు తెలిపారు. ఎంపీపీ దూదిపాల రేఖ భర్త దూదిపాల శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో జరిగిన బర్త్‌డే వేడుకల్లో పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, ఉపాధ్యాక్షులు బొడ్డులపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి నంద్యాల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మోహినోద్దీన్, కార్యదర్శి సిలువేరు శ్రీధర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ చేపూరి కార్తిక్, పెద్దిశెట్టి మహేందర్, భూతరాజు సైదులు, రమావత్ సేవా, ఖదీర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

*చౌటుప్పల్, మే 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1992-93 పూర్వ విద్యార్ధులు తమ తోటి సహచర విద్యార్ధి ఎండి.చాంద్‌పాషా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే క్రమంలో అతడి భార్య జరీనాబేగం అనారోగ్యంతో మృతి చెందింది. ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం పూర్వ విద్యార్ధులు సమకూర్చిన రూ.50 వేల నగదును వారి పిల్లలకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు ముత్యాల హన్మంతరెడ్డి, సుర్వి నర్సి ంహాగౌడ్, గజం ఆనంద్, నర్రా రామలింగారెడ్డి, ఊడుగు వెంకటేశం, ఎండి.ఎజాజ్‌పాషా, సుర్కంటి భుజంగరెడ్డి, వీరమల్ల ఓంనారాయణ, చెరుకు మల్లేశంగౌడ్ తదితరులున్నారు.

## రిటైర్డ్ టీచర్ రవీందర్‌కు ఘనంగా నివాళ్ళర్పించిన విద్యార్దులు

*రామన్నపేట, మే21 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచర్‌గా సుధీర్ఘ కాలంపాటు పనిచేసిన గార్లపాటి రవీందర్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందగా స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్దులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్బంగా పలువురు గురువైన రవీందర్ గత స్మృతులను గుర్తు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జమీరుద్దిన్, మహ్మద్ నాసర్, అయ్యా డపు నర్సి రెడ్డి, కొత్తపల్లి అబ్రహాంకుమార్, సాల్వేరు లింగం, మహ్మద్ మహబూబ్‌అలీ, మహేశ్వర ం అశోక్, కిరణ్, గురుకు శివ, బట్టె సంతోష్‌కుమార్, మహ్మద్ జాని కళాశాల అద్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాల్లో సత్తా చాటిన తండా ప్రవీణ్

*సంస్థాన్‌నారాయణపురం, మే 21 ప్రభాతవార్త*

కెతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన తండా వెంకటేశం కుమారుడు తండా ప్రవీణ్ సత్తా చాటారు. ఇంజనీరింగ్ విభాగంలో 3289 ఉత్తమ ర్యాకుం సాధించారు. పదో తరగతిలో 9.7 జిపిఎ మార్కులు సాధించి ఇంటర్‌లో 946 మార్కులు సాధించారు. ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయగా, గ్రామస్తులు అభినందించారు.

## మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంచార్జ్ విసిగా నవీన్ మిట్టల్

*నార్కట్‌పల్లి, మే 21 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంచార ్జ విసిగా సీనియర్ ఐఏఎస్ అధకిఆరి నవీన్ మిట్టల్ నియమితులయ్యారు.ఇప్పటికే పవిలో ఉన్న పలు విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవీ కాలం ఈ నెల 21తో ముగిసిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇంచార్జ్ వీసిలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం పదవిలో కొనగాతున్న ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి నవీన్ మిట్టల్‌కు నేడు అధికారికంగా బాధ్యతలను అప్పగించనున్నారు.ఈ సందర్భంగా ఆచార్య గోపాల్ రెడ్డికి నేడు వీడ్కోలు సమావేశం నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

*చిట్యాల, మే21, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సి పాలిటీలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి,మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కృష్ణ, లింగస్వామి, ఇబ్రహీం, గణేష్, రెముడాల మధు, జిట్టా చంద్రకాంత్, తాడూరి చంద్రం పాల్గొన్నారు.